## నూతన వధువరులను ఆశీర్వదించిన మాజీ ఎంపి



నూతన వధువరులను ఆశీర్వదిస్తున్న మాజీ ఎంపి బిబి పాటిల్

**మనూర్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మైకోడ్ గ్రామానికి చెందిన శివకుమార్ సోదరుడు కృష్ణ వివాహ వేడుకలకు మాజీ ఎంపి బిబి పాటిల్ హాజరై నూతన వధువరులను ఆశీర్వదించి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వీరశైవ లింగాయత్ సమాజ్ జిల్లా అధ్యక్షులు నర్సింలు, సిద్దేశ్వర్, జగదీశ్వర్, మాజీ జడ్పీటిసి సభ్యులు రాజు రాథోడ్, మారుతిరెడ్డి, అరుణ్‌రాజ్, పత్రి రామకృష్ణ, ఈశ్వరప్ప తదితరులు పాల్గొన్నారు.

## పుస్తె,మెట్టెల వితరణ



పుస్తే మట్టెలను అందిస్తున్న దృశ్యం

**నర్సాపూర్ రూరల్,ఫిబ్రవరి 23,ప్రభాతవార్త:** మండల పరిధి నత్నయపల్లి గ్రామానికి చెందిన నీలి భాస్కర్,మంజుల కూతరు స్పందన వివాహనికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రఘువీర్ రెడ్డి ఆదివారం నాడు పుస్తే,మట్టేలను అందించారు. కార్యక్రమంలో బీజెవైఎం మండల అధ్యక్షుడు రాజేష్, నత్నాయపల్లి బూత్ అధ్యక్షుడు సాయినాథ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన ప్రవేశ పరీక్ష

**కొల్చారం, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన కొల్చారం గ్రామంలో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఆదివారం నిర్వహించిన ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. 5-9వ తరగతి వరకు నిర్వహించిన ప్రవేశ పరీక్షకు 677 మంది విద్యార్థులు హాజరు కావలసి ఉండగా, 668 మంది విద్యార్థులు హాజరయ్యారు. 9 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. 98 శాతం విద్యార్థులు హాజరు కావడం గమనార్హం.

## శేరీలలో ఘనంగా మల్లన్న స్వామి మహోత్సవాలు

**వెల్దుర్తి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:** వెల్దుర్తి మండల పరిధిలోని శేరీల గ్రామంలో యాదవుల ఆరాధ్య దైవం మల్లన్న మహోత్స వాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆదివారం మల్లన్నకు బండ్ల ఊరేగింపు నిర్వహించారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం బండ్లను ఊరేగింపులో పోతరాజుల విన్యాసాలు, ఆటపాటలతో యాదవ సంఘం సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు అత్యంత భక్తిశ్రద్ధలతో ఉత్స వాలను నిర్వహించారు. ఉత్స వాలను తిలకించేందుకు మండలంలోని పరిసర గ్రామాల నుండి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని బండ్ల ఊరేగింపులో పాల్గొన్నారు. అనంతరం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## గురుకులంలో విద్యార్థుల రద్దీ



**సిర్గాపూర్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన సిర్గాపూర్‌లోని టిజి టియుఆర్‌జెసి గురుకులం వద్ద ఆదివారం విద్యార్థులతో సందడి నెలకొంది.ఆదివారం గురుకులంలో 5వ తరగతి నుంచి 9వ తరగతి వరకు ప్రవేశానికై పరీక్షలు నిర్వహించారు. పరీక్షలకు 233 మంది విద్యార్థులు తమ పోషకులతో హాజరు కావడంతో పాఠశాల పరిసరాలను రద్దీగా మారాయి.

## కాంగ్రెస్‌తోనే అభివృద్ధి



చిన్నశంకరంపేటలో మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

**చిన్నశంకరంపేట,ఫిబ్రవరి 23,ప్రభాతవార్త:** మెదక్ నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యం అని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి ముత్తిగల రామ చంద్రం అన్నారు. ఆదివారం నాడు చిన్నశంకరంపేటలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ.... ఈనెల 27న జరుగనున్న మెదక్,కరీంనగర్,నిజామాబాద్,ఆదిలాబాద్ పట్టభద్రుల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలిపించాలన్నారు.గత పాలనలో మెదక్ నియోజకవర్గం పూర్తిగా నిర్లక్ష్యం అయిందని, మెదక్ అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీనే గెలిపించాలని కోరారు. ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మిర్జాపల్లి మాజీ సర్పంచి పోతరాజు జనార్ధన్, మోహన్ నాయక్, మహిపాల్, సాయిలు, శత్రు, వెంకటేష్ ు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

**ఉప్పల్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త** : ఉప్పల్ మినీ శిల్పారామంలో వారంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం వాగ్దేవి సంగీత విద్యాలయం గురువు తాడేపల్లి సుబ్బలక్ష్మి ఆధ్వర్యంలో సద్గురు త్యాగరాజ ఆరాధన ఉత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వీణపై సుధాకర్, వేణువుపై శ్రీ దత్తాత్రేయులు రాంమోహన్, మృదంగంపై జయకుమార్ ఆచార్య, కీబోర్డు కిరణ్ సహకరించారు. సంగీత కళాకారులు సరిత, పద్మ, హైమావతి, శృతి, జనార్దన్, శ్రీకర్, మౌక్తిక, శ్రీనివాస్, అన్నపూర్ణ, ద్రాక్షాయణి, శృతి, శ్రావ్య, లక్ష్మి, అభిలాస్, తదితరులు తమ కీర్తనలతో ఆకట్టుకున్నారు. తులసి దళములతో, నగుమోము, పంచరత్న కృతులు, ఎందరో మహానుభావులు, జగదానందకారక, సాందిచేన్ దుడుకుగల, కనకన రుచిరా తదితర కృతులను అలపించారు.

# విజయవంతంగా ముగిసిన ఈ బాహాసే బగ్గీల ఫైనల్ పోటీలు

### విజేతగా నిలిచిన నిలిచిన పూణే ఇంజనీరింగ్ బీమా పాటిల్ కళాశాల విజేతలకు బహుమతుల ప్రధానం




విజయవంతంగా ముగిసిన ఈ బాహాసే ఇండియా 2025 బగ్గీల ఫైనల్ పోటీలో గెలిచిన విజేతలకు బహుమతులనుఅందజేస్తున్న కళాశాల ప్రతినిధులు తదితరులు

**నర్సాపూర్ , ఫిబ్రవరి 23. ప్రభాతవార్త :**
నర్సాపూర్ పట్టణ సమీపంలోని బి.వి.రాజు ఇంజనీరింగ్ కళాశాలలో గత నాలుగు రోజులుగా జరుగుతున్న ఈ బాహా సే ఇండియా పోటీలలో భాగంగా నాలుగవ రోజు ఆదివారం ఎలక్ట్రికల్ కార్ రేసింగ్ పోటీలు హోరాహోరిగా జరిగాయి. ఈ పోటీలకు 51 బృందాలు సాంకేతికంగా తనిఖీ చేయగా వాటిలో 44 చెట్లు కఠినమైన సవాళ్లకు ఎదుర్కొని ఈవెంట్ యొక్క చివరి వరకు అర్హత సాధించి పోటీలో తలపడ్డాయి. నాలుగవ రోజు నాలుగు గంటల పాటు ఎండురెన్స్ నిర్వహించారు. ఇందులో ద్రోణాచార్య అవార్డు అకాడమీ ఆఫ్ పూణే ఇంజనీరింగ్ కు చెందిన బీమా గౌడు పాటిల్ ల్ కళాశాల కారు నెంబర్ ఈ 47 మొదటి స్థానం దక్కించుకుంది. రెండవ స్థానంలో గవర్నమెంట్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ఔరంగాబాద్ నిలువగా మూడవ స్థానంలో నర్సాపూర్ బి వి ఆర్ ఐ టి కళాశాల నిలిచింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రొఫెసర్ డాక్టర్ వి బాల కిష్టారెడ్డి తెలంగాణ రాష్ట్ర ఉన్నత మండలి చైర్మన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలక్ట్రిక్ ఆటోమేటిక్ అండ్ సెమీ కండక్టర్ తయారీలో ఆవిష్కరణలకు ఉన్నాయని యువ ప్రతిభకు భారతదేశంలో చాలా అద్భుతమైన ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులకు ఆచరణత్మకంగా అందేలా చేయూతని ఆయన తెలియజేశారు అదేవిధంగా విష్ణు విద్య వైస్ చైర్మన్ రవిచంద్రన్ రాజగోపాల్ మాట్లాడుతూ తమ కళాశాలలో ఇటువంటి పోటీలకు నాంది పలుకుతూ దక్షిణ భారతదేశంలో రెండవసారి నిర్వహించేఅవకాశం మాకళాశాలకు దక్కడం గర్వకారణం గా భావిస్తున్నా మన్నారు.
విద్యార్థులకు తరగతి గది అవతల పాఠ్యాంశాలను నేర్చుకునేందుకు కృషి చేస్తామన్నారు.బి.వి.ఆర్ ఐటి కళాశాల టెక్నాలజీలకు మారుపేరుగా ఇంజనీరింగ్ విద్య నందు ఎల్లప్పుడూ ముందుంటుందని ఆయన గుర్తు చేశారు. అనంతరం ఆర్గనైజింగ్ కమిటీ చైర్మన్ బహుసే ఇండియా బాలరాజ్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఈబాహ సే ఇండియా యొక్క సంవత్సరాలు 10 అద్భుతమైన సంవత్సరాలు ఈ సంవత్సరం సాక్షిగా ప్రత్యేకమైన వని బహుసే ఇండియా ఈవెంట్ చరిత్రలో జట్ల గరిష్ట భాగస్వామ్యం సాంకేతిక నైపుణ్యం స్థిరత్వం కనెక్టివిటీ యొక్క ప్రధాన స్తంభాలపై నిలుస్తుంది అన్నారు. ఈ పోటీలకు వచ్చిన విద్యార్థులకు అధ్యాపకులకు బి వి ఆర్ ఐ టి కళాశాల యాజమాన్యం ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసింది. ఈ కార్యక్రమంలో బిపిఎల్ మార్కెటింగ్ డైరెక్టర్ సుకుమార్ జైన్, విష్ణు విద్యా సంస్థల చైర్మన్ విష్ణు రాజు, ఎయిట్ ఇయర్స్ డైరెక్టర్ రామంతం టాటా మోటార్స్ జనరల్ మేనేజర్ ఉమేష్ అభయాన్కర్, ఈ భాజా సైన్ ఇండియా కన్వీనర్ వినోద్ కుమార్, బాలసుబ్రమణ్యం డాక్టర్ లక్ష్మిప్రసాద్, ప్రిన్సిపాల్ సంజయ్ దూబే, డీజీఎం కాంతారావు, మేనేజర్ బాపిరాజు, ఏవో సురేష్ ఆయా రాష్ట్రాల విద్యార్థులు పాల్గొన్నారు

# సోషల్ వేదిక...పార్టీలకు ప్రచార వాహిక

-సామాజిక మాధ్యమాలపై పార్టీల ఫోకస్
-రాజకీయ పార్టీలకు ప్రత్యేక సోషల్ వింగ్

**నారాయణఖేడ్, ఫిబ్రవర 23, ప్రభాతవార్త:**
రాజకీయ పార్టీలు సామాజిక మాధ్యమాలపై దాదాపుగా పూర్తిగా ఆదారపడి ప్రత్యేకంగా సోషల్ వింగ్‌లు ఏర్పాటు చేసుకుని జోరుగా ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని చెప్పడంలో అతిశయోక్తి కాదని చెప్పవచ్చు. సోషల్ మీడియాలో పెట్టిన పోస్టులకు క్షణాల్లో లక్షలాదిగా ప్రజలు వీక్షించడంతో పాటు ఆ పోస్టును ఇతరులకు పోస్టు చేస్తుండటంతో నాయకులకు ఆ వేదిక బలమైందిగా మారింది. అధికార, ప్రతిపక్ష పార్టీలతో పాటు చిన్న చితక పార్టీలు, నాయకులు సోషల్ మాడియాను (వాట్సాఫ్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, ట్విట్టర్, యూటూబ్) తమ కరపత్రాలుగా మార్చుకుంటున్నాయని ప్రత్యేకంగా చెప్పాల్సి న పనిలేదు.
తాము చేపట్టిన అభివృద్ధి, చేపట్టబోయే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను పోస్టు చేస్తూ ప్రత్యర్థి పార్టీలపై విమర్శలు చేయడం సాదారణంగా మారిపోయింది. తమ భావజాలాన్ని స్వేచ్ఛగా వ్యక్తపర్చడానికి సోషల్ మీడియా వేదికగా మారిందని చెప్పవచ్చు. నారాయణఖేడ్ నియోజకవర్గానికి వస్తే ఎంపి సురేష్‌కుమార్ శెట్కార్, ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డిలు అధికార కాంగ్రెస్ పార్టీ వారు కావడంతో నియోజకవర్గాల్లో చేపట్టే అభివృద్ధి పనుల శంకుస్థాపనలు, ప్రారంభోత్స వాలు, సంక్షేమ పథకాల అమలు తదితర కార్యక్రమాలు నియోజకవర్గంలో ఏదేని ఓ గ్రామంలో నిత్యం ఎంపి, ఎమ్మెల్యే లేదా వారి అనుచరులు పాల్గొంటున్నారు. మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి గతంలో రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా బాధ్యతలు నిర్వహించి ఉండటంతో దశాబ్ద కాలంలో అంతా తానే చేశానని అధికార పార్టీపై విమర్శలు గుప్పిస్తూ పోస్టులు పెడుతున్నారు.
అధికర, ప్రతిపక్ష పార్టీల తీరు ఇలా ఉంటే భారతీయ జనతా పార్టీ, ఆయా చిన్నా చితక పార్టీలు చేపట్టే కార్యక్రమాలకు సంబంధించిన ఫోటోలను, వీడియోలను సామాజిక మాధ్యమాల్లో అప్లోడ్ చేస్తూ తమ ప్రచారాన్ని సాగించుకుంటున్నారు. రాజకీయ పార్టీల నాయకులతో పాటు అధికారులు సైత సామాజిక మాధ్యమాలను విరివిగానే వినియోగించుకుంటున్నారని చెప్పవచ్చు.

### బిజెపి ద్వారానే తెలంగాణ ప్రజలకు మంచి జరుగుతుంది:ఎంపీ ఈటల

**కుషాయిగూడ, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త.** బిజెపి అధికారంలోకి వస్తేనే తెలంగాణ ప్రజల కష్టాలు తీరుతాయని మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ జిహెచ్‌ఎంసి కాప్రా సర్కిల్ పరిధిలోని ఎస్‌బి కాలనీ మీర్పేటకు చెందిన తెలంగాణ ఉద్యమ నేత టిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు నవీన్ మరో 50 మంది కార్యకర్తలు నాయకులతో కలిసి బిజెపి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధికార ప్రతినిధి, బిజెపి మీర్పేట్ డివిజన్ అధ్యక్షులు రామ్ ప్రదీప్ ఆధ్వర్యంలో బిజెపి పార్టీలో ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశవ్యాప్తంగా బిజెపి మోడీ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు దేశానికి ఎంతో ఉపయోగపడుతున్నాయి తెలంగాణ రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రావడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి అన్నారు.ఉప్పల్ నియోజకవర్గం మీర్పేట్ హెచ్బి కాలనీ డివిజన్ టిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు ప్రవీణ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## తులాభారంలో పాల్గొన్న భక్తులు

**ఎల్.బి.నగర్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:** మహాశివరాత్రి అక్షర తులాభార, లక్ష రుద్రాక్షల అభిషేక మహోత్స వ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కొత్తపేట భవాని క్రాస్‌రోడ్ శ్రీభవాని మందిరంలో ఆదివారం మహాశివరాత్రి సందర్భంగా విశేష పూజా కార్యక్రమంలో భాగంగా దేవాలయం చైర్మన్ భావనఋషి, వీరమల్ల కాటంరాజు ఆధ్వర్యంలో వేద పండితుడు కోటేశ్వరరావు పౌరోహిత్యంలో ఆదివారం రూపాయి నానాలు, లక్ష రుద్రాక్షలతో తులాభారం అభిషేక మహోత్స వాన్ని భక్తుల కోలాహలం మధ్య వైభవంగా నిర్వహించారు.

### పాఠశాలలే ప్రయోగశాలలు కావాలి:సుమన్

**ఎల్.బి.నగర్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:** పాఠశాలలే ప్రయోగశాలలు కావాలని దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత, సినీనటుడు సుమన్ పేర్కొన్నారు. ఎల్బీనగర్ నారాయణ సిట పిండి పుల్లారెడ్డి గార్డెన్ దగ్గర ఉన్న పాఠశాలలో ఆదివారం అన్వేషణ 2025 సైన్స్ ఫెయిర్ కార్యక్రమం నిర్వహించగా గెస్ట్ఆఫ్ హానర్ అద్భుతంగా ఉన్నాయని విద్యార్థులను కొనియాడారు. ప్రదర్శనలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను సుమన్ ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కోర్ డీన్ వెంకటరెడ్డి, హైదరాబాద్ సిట స్కూల్స్ డీన్ మదనాచారి, ఏజీఎం సదాశివుడు, ఆర్ఎంఒ హెడ్ గురునాథం, పాఠశాల ప్రిన్సిపల్స్ నాగరాణి, సురేష్, అకాడమిక్ డీన్ విష్ణువర్ధన్, ఏవో శశిధర్‌రెడ్డి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి సబితా ఇంద్రారెడ్డి

**సరూర్‌నగర్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:** యువత చెడు వ్యవసనాలకు దూరంగా ఉండి శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పట్లోళ్ళ సబితా ఇంద్రారెడ్డి పిలుపునిచ్చారు. నియోజకవర్గంలోని జల్‌పల్లి మున్సిపాలిటీ వాది-ఎ-ఉమర్ కాలనీలో నూతనంగా ఏర్పాటైన బాక్స్ క్రికెట్ గ్రౌండ్‌ను ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.

### పేదలకు ఉచితంగా వైద్య సేవలు అందించాలి : చేతన

**ఉప్పల్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త :** నిరుపేదలకు ఉచితంగా వైద్య సేవలు అందించేందుకు ప్రైవేటు ఆసుపత్రి నిర్వహకులు కృషి చేయాలని హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ కక్కిరేణి చేతన పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం హబ్సిగూడ స్ట్రీట్‌నెం.7లోని డాక్టర్ దీరజ్ పెయిన్ రిలీఫ్ సెంటర్‌ను ఆమె సందర్శించి రోగులకు ఉచితంగా అందిస్తున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు చెల్లోజు ఎల్లాచారి, పి.శైలేందర్, కట్ట భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రేమించి పెళ్లి చేసుకుని మనస్తాపంతో యువతి ఆత్మహత్య

**ఉప్పల్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త :** ప్రేమించి పెళ్లి చేసుకున్న ఒక యువతి తన భర్త మరో మహిళతో ఫోన్‌లో మాట్లాడుతుండడంతో మనస్థాపం చెంది ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఎస్ఐ కోటేశ్వర్‌రావు తెలిపిన వివరాల ప్రకారం..సూర్యాపేట జిల్లా మద్దిరాల మండలం, పోలిమల్ల గ్రామానికి చెందిన ఆకుల మనీషా (24), అదే జిల్లా తుంగతుర్తి మండలం, వెంపటి గ్రామానికి చెందిన పులిగుజ్జు సంపత్ (26) స్నేహితులు. నగరంలోని నీలోఫర్ ఆసుపత్రిలో సంపత్ ల్యాబ్ టెక్నిషియన్‌గా పనిచేస్తుండగా, మనీషా కూడా అదే ఆసుపత్రిలో పనిచేసేదని తెలిపారు. ఇదే క్రమంలో వీరిద్దరు గత కొద్ది సంవత్సరాలుగా ప్రేమించుకుంటున్నారని, గత ఏడాది ఫిబ్రవరి 14వ తేదిన ఆర్య సమాజ్‌లో ప్రేమ వివాహం చేసుకుని రామంతాపూర్ కామాక్షిపురంలో ఉంటున్నారని తెలిపారు. కాగా పెళ్లి జరిగిన కొద్ది రోజుల నుంచి సంపత్ కట్నం తీసుకుని రావాలని మానసికంగా, శారీరకంగా వేధించేవాడని, అతనితోపాటు బందువు బోయిన మున్నిత అనే మహిళ కూడా కట్నం తీసుకుని రావాలని వేధించారని తెలిపారు. దీంతో మనీషా వీరి వేధింపుల గురించి తల్లిదండ్రులకు చెప్పి బాధపడిందని తెలిపారు. . శనివారం రాత్రి మరో మహిళతో సంపత్ మాట్లాడుతుండడంతో మనీషా మనస్థాపం చెంది ఇంట్లోకి వచ్చి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. దీంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించారు. ఈ మేరకు ఉప్పల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

### ఉప్పల్ సాగర్ గ్రామర్ స్కూల్ ఉపాధ్యాయులపై కేసు నమోదు

**ఉప్పల్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త :** విద్యార్థి ఆత్మహత్యకు కారణమైన ఒక పాఠశాల కరస్పాండెంట్‌తోపాటు, ఇద్దరు ఉపాధ్యాయులపై ఉప్పల్ పోలీసులు కేసు నమోదు చేశారు.ఎస్ఐ కోటేశ్వర్‌రావు తెలిపిన వివరాల ప్రకారం..ఉప్పల్ న్యూభరత్‌నగర్‌లోని సాగర్ గ్రామర్ స్కూల్‌లో శనివారం పాఠశాల పిఇటి అంజనేయులు కొట్టారనే కారణంతో ఆదే పాఠశాలలో చదువుతున్న ముంగ సంగారెడ్డి అలియాస్ సాయి (14) పాఠశాల నాలుగో అంతస్థు నుంచి దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. దీంతో పలు విద్యార్థి సంఘాలు, విద్యార్థి తల్లిదండ్రులు స్కూల్ ముందు ఆందోళన నిర్వహించారు. క ఉపాధ్యాయులు పరారీలో ఉన్నారని పోలీసులు తెలిపారు. కాగా విద్యార్థి మరణానికి బాధ్యత వహిస్తూ పాఠశాల నిర్వహకులు రూ.12లక్షలు పరిహారం ఇచ్చేందుకు అంగీకరించినట్లు సమాచారం. రూ.లక్ష నగదు, రూ.11లక్షల చెక్‌లు ఇచ్చారని, మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకుని వెళ్లినట్లు పోలీసులు తెలిపారు. ఈ మేరకు ఉప్పల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి

**కొల్చారం, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:**
కొల్చారం మండల పరిధిలోని వరిగుంతం గ్రామానికి చెందిన బాలయ్యల గోపాల్ కుమారుడు రామకృష్ణ వివాహం కీర్తనతో మండల కేంద్రమైన కొల్చారంలోని బాబా ఫంక్షన్ హాల్‌లో ఆదివారం జరిగింది. ఈ వివాహానికి నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునితా లక్ష్మారెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ జెడ్పీటీసీ మేఘమాల సంతోష్, రాజా గౌడ్, ఆది లక్ష్మయ్య, ఎల్లమయ్య, మహేష్, గోవర్ధన్, నియోజకవర్గ స్థాయి ప్రజా ప్రతినిధులు హాజరయ్యారు.
అలాగే మాచవరం సమీపంలోని శ్రీ రాజరాజేశ్వరి ఫంక్షన్ హాల్‌లో కిష్టపూర్ గ్రామ బీఆర్ఎస్ పార్టీ మాజీ ఉప సర్పంచి కొండాపురం కిష్టయ్య కుమారుడు సునీల్ కుమార్, శిరీషల వివాహానికి ఎమ్మెల్యే వాకిటి సునీతా లక్ష్మారెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ మేఘమాల సంతోష్ కుమార్, యూత్ ప్రెసిడెంట్ సంతోష్ రావు, గ్రామ మాజీ సర్పంచి తిరుణగారి గోదావరి, వెంకట్రాములు, పార్టీ వైస్ ప్రెసిడెంట్ నాగరాజు, సీనియర్ నేతలు రాజయ్య, రవి, యం. నరేందర్, నర్సింలు, పోచయ్య, పుష్పరాణి, యాదమ్మ, నిర్మల, సత్తమ్మ పాల్గొన్నారు.



నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి

## వధూవరులను ఆశీర్వదించిన నగేష్ శెట్కార్



నూతన వధువరులను ఆశీర్వదిస్తున్న నగేష్ శెట్కార్

**నారాయణఖేడ్,ఫిబ్రవరి23,ప్రభాతవార్త:** మండల పరిదిలోని హన్మంతరావు పేట గ్రామానికి చెందిన విశ్వనాథం కుమారిడి వివాహ వేడుకలకు ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు నగేష్‌కుమార్ శెట్కార్ హాజరై నూతన వధువరులను ఆశీర్వదించి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మల్లగౌడ్, విఠల్‌గొండ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ వార్షికోత్సవంలో ఆదర్శ్‌రెడ్డి

**రామచంద్రాపురం, ఫిబ్రవరి23, ప్రభాతవార్త:** రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని ఎస్ఎన్ కాలనీలో కొలువున్న శ్రీ పోచమ్మ తల్లి (గోల్డెన్ టెంపుల్) 4వ వార్షికోత్స వ ఉత్స వాలు ఆదివారం ఘనంగా ప్రారంభించారు. ఆలయంలో ఉదయం అర్చకులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వార్షికోత్స వ పూజా కార్యక్రమాలకు బిఆర్ఎస్ రాష్ట్ర నేత వెన్నవరం ఆదర్శ్‌రెడ్డి హాజరై అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆదర్శ్‌రెడ్డితో పాటు రామచంద్రాపురం మాజీ కార్పోరేటర్ తొంట అంజయ్య, నాయకులు కావలి గంగయ్య, శ్రీరమని, డప్పు నరసింహా, డప్పు పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

### నూతన వధువరులకు మంత్రి దామోదర్ ఆశీస్సులు



: నూతన వధువరులను ఆశీర్వదిస్తున్న మంత్రి దామోదర

**జహీరాబాద్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:** జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, రాయికోడ్ మాజీ ఎంపిపి అధ్యక్షులు గొల్ల అంజయ్య సోదరుడి కుమార్తె వివాహ వేడుకలు ఆదివారం పట్టణంలోని ఎస్వీ కన్వెన్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. వివాహ వేడుకలకు రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సి దామోదర్ హాజరై నూతన వధువరులను ఆశ్వరించి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. వివాహ వేడుకలకు హాజరైన మంత్రి దామోదర్‌ను కాంగ్రెస్ నాయకులు డాక్టర్ సిద్దం ఉజ్వల్‌రెడ్డి, మాజీ చైర్మన్ మహ్మద్ తన్వీర్, సిడిసి చైర్మన్ ముబీన్, ఆలయ మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు హన్మంతరావు పాటిల్, నర్సింహారెడ్డి, రామలింగారెడ్డిలు ఘనంగా స్వాగతం పలికారు.

### ఎనకపల్లిలో ప్రారంభమైన అఖండ సప్తాహం



హరినామ సప్తహ భజనలు ప్రారంభిస్తున్న భజన మండలి భక్తులు

**నాగల్‌గిద్ద, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఎనకపల్లి గ్రామంలో ఆదివారం అఖండ హరినామ సప్తహ భజన కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. భజన మండలి భక్తులు పూజా కార్యక్రమాలు నిర్వహించి భజనలు ప్రారంభించారు. మహారాష్ట్రలోని పండరిపూర్ బీమదాసు మహారాజ్‌స్మారకంగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ అంజిరెడ్డి, మాజీ సర్పంచ్ అంజిరెడ్డి, డీలర్ విఠల్ సాగర్ పాల్గొన్నారు..

## ఆలయ నిర్మాణానికి పూజలు



కేతకి ఆలయ శిఖర పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్న అర్చకులు

**సిర్గాపూర్, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన సిర్గాపూర్‌లో నూతనంగా ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి ఆలయాన్ని నిర్మించేందుకు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆదివారం అయ్యప్పస్వామి దీక్షాపరులు శాస్త్రీయ పద్ధతిన ఆలయ ప్రధాన ద్వారం గడప స్థాపన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యప్పస్వామిని స్మరిస్తూ నిర్వహించిన పూజా కార్యక్రమాలతో ఆలయ పరిసరల ప్రాంతాల భక్తిపారవశ్యంతో అలరారాయి. పూజా కార్యక్రమాలకు చేరుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందచేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి సభ్యులు, అయ్యప్ప గురుస్వాములు పాల్గొన్నారు.

### కేతకి ఆలయంలో జాతర ఉత్సవాలు ప్రారంభం

**ఝరాసంగం, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఝరాసంగంలోని శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రిని పురష్కరించుకునినిర్వహించే జాతర మహోత్స వాలను ఆలయ శిఖర పూజా కార్యక్రమాలు నిర్వహించి ఉత్స వాలను ప్రారంభించారు. పార్వతీ దేవి సమేతంగా కొలువున్న శ్రీ కేతకి సంగమేశ్వరుడికి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి ఆలయ శివారులోని నాగుల పుట్ట వద్ద పూజలు నిర్వహించారు. పుట్ట నుంచి మట్టిని తెచ్చి ఆలయ ధ్వజారోహణం చేసి ఆలయ శిఖర పూజా కార్యక్రమాలు నిర్వహించి ఉత్స వాలకు అంకురార్పణ చేశారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ శివరుద్రప్ప, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హన్మంతరావు పాటిల్, ఈదుపల్లి శేఖర్ పాటిల్, ఎంపి సంతోష్‌పాటిల్, కే మాలయ్యస్వామి, రికార్డ్ అసిస్టెంట్ రమేష్, జి బసయ్యస్వామి తదితరులు పాల్గొన్నారు.

### రాయలసీమ యూనివర్సిటీ వైస్ చాన్సలర్‌కు ఎమ్మెల్యే సత్కారం

ఉప్పల్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త : మూడు దశాబ్దాల పాటు ఒయులో పనిచేసిన ప్రొ.వెంకట బసవరావు కర్నూల్‌లోని రాయలసీమ యూనివర్సిటీ వైస్ చాన్స లర్‌గా నియమితులు కావడం పట్ల ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ప్రభుదాస్, జి.శ్రీనివాస్‌రెడ్డి, పలువురు కాలనీ సంఘం నేతలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో సేవాదళ్‌కు ఘనమైన చరిత్ర

**జిల్లా ఇన్చార్జీ వాజిద్ మహెక్**

**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీలో సేవాదళ్ విభాగానికి ఘనమైన చరిత్ర ఉందని ఆ సంస్థ జిల్లా ఇన్చార్జ్ వాజిద్ మహెక్ అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు రాజేశ్వర్‌రెడ్డి అధ్వర్యంలో చివరి ఆదివారం సందర్భంగా స్థానిక పార్టీ కార్యాలయంలో జెండాను ఎగురవేశారు. జిల్లా ఇన్చార్జి వాజిద్ మహెక్ మాట్లాడుతూ కాంగ్రెస్ వాటిలో సేవాదళ్‌కు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. పార్టీ కార్యక్రమాలతోపాటు సేవా కార్యక్రమాల్లో సేవాదళ్ విభాగం ముందుండి పనిచేస్తుందన్నారు. జిల్లా సేవాదళ్ అధ్యక్షులు రాజేశ్వర్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్వర్‌పాషా మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ప్రతి వాడలో జెండా ఆవిష్కరణలు చేస్తామని అన్నారు. హర్‌గావ్, హర్‌గలి సేవాదళ్ నినాదంతో ముందుకెళుతామని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ మీడియాసెల్ కన్వీనర్ సీజే బెనహర్, సేవాదళ్ నాయకులు సుభాష్ ఖత్రి, అలీ, లోక్‌నాథ్, సంజీవరెడ్డి, జగదీష్, వెంకటలక్ష్మి, ఉమర్, హమీద్ మహెక్, వేణురెడ్డి, నవీన్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## కనిపించకుండా పోయిన వ్యక్తి చెట్టుకు వేలాడుతూ..

**మద్దూర్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:** గత నాలుగు రోజుల నుంచి రేణివట్ల గ్రామానికి చెందిన సిరిగాని రాములు కనిపించకుండా పోయి పెదిరిపహాడ్ గ్రామ శివారులో కనిపించిన సంఘటన మద్దూరు పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఇందుకు సంబంధించి ఎస్సై విజయ్ కుమార్ కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. గత నాలుగు రోజుల కిందట లేని రేణివట్ల గ్రామానికి చెందిన రాములు అనే వ్యక్తి మతిస్థిమితం లేకుండా కనిపించకుండా పోయాడని పాఠకులకు విధితమే. ఆ వ్యక్తి ఆదివారం మద్దూరు మండల పరిధిలోని పెదిరిపహాడ్ గ్రామ శివారులోని శివాలయం ఎదురుగా ఓ చెట్టుకు ఉరివేసుకొని వేలాడుతూ కనిపించడంతో గ్రామస్తులు పోలీసులకు సమాచారం అందించారు. అప్పటికే ఆ శవం దుర్వాసన రావడంతో అక్కడికి ఎవరు వెళ్లకుండా చూస్తూ ఉండిపోయారు. పోలీసులు ఈ కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం నారాయణపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పూర్తి వివరాలు పోస్టుమార్టం అయిన తర్వాత అందిస్తామని ఎస్సై విజయ్ కుమార్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## పాఠశాల విద్యార్థులు క్షేత్ర సందర్శన

**మద్దూర్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లా మద్దూరు మండల పరిధిలోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెదిరిపహాడ్ విద్యార్థులు ఒక్కరోజు క్షేత్ర సందర్శన నారాయణపేటలో జెసి ఫామ్‌లో 200 మంది విద్యార్థులు ఫామ్‌హౌస్‌ను సందర్శించారు. డా. చంద్రమోహన్ మాట్లాడుతూ ఆర్గానిక్ ఫామ్ గురించి ఆర్గానిక్ ఫామ్ వల్ల లాభాలు ఏ విధంగా చేయాలి ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ రావు అని సేంద్రియ ఎరువులు ఎలా తయారు చేయాలనే పలు విషయాలు తెలియజేశారు. విద్యార్థులు ఫామ్‌హౌస్‌లోని వివిధ రకాలైనటువంటి పండ్ల చెట్లను జామ టెంకాయ, దానిమ్మ, బొప్పాయి, యాపిల్, సపోటా, అల్లనేరడి చెట్లను, సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలకృష్ణప్ప, ఎస్‌ఎ నాగార్జున రెడ్డి, డీఎస్‌ఓ హెచ్.భాను ప్రకాష్, భాస్కర్, శ్రీనివాసం, రాజారత్నం, రవీందర్ రెడ్డి, రవీందర్ నాయక్, రవీందర్, శబరి, స్వప్న, యుగంధర్ రెడ్డి, మల్లిక పాల్గొన్నారు.

## రైతును రాజు చేయడమే ప్రభుత్వ లక్ష్యం

**మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు**

**కల్వకుర్తి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:** రైతును రాజు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని జిల్లెల్ల గ్రామ మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు పేర్కొన్నారు. ప్రతి రైతుకు సంక్షేమ పథకాలను అందించి రైతులకు మేలు కల్పించాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రవేశపెట్టిన రాయితీ పథకాల లో భాగంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో మంజూరైనా స్ప్రింక్లర్ల సెట్లను 6 మంది రైతులకు ఆదివారం మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు కల్వకుర్తి పట్టణంలో అందించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వమని, రైతుల కోసం అహర్నిశలు పనిచేస్తుందన్నారు. ప్రభుత్వం అందించే పథకాలను రైతులు సద్వినియోగపర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ రవిగౌడ్, వైస్ చైర్మన్ శ్యామ్ సుందర్ రెడ్డి, శ్రీ రామా స్ప్రింక్లర్ల డిస్ట్రిబ్యూటర్ శ్రీధర్ రెడ్డి, గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షుడు మహేందర్, కుర్వ సంఘం అధ్యక్షుడు చిక్కొండ బీరయ్య, బాల్ జంగయ్య, సుల్తాన్, భాస్కర్, మహేష్, బాలస్వామి, రామకృష్ణ రైతులు భగవంత్, గోపాల్ గౌడ్, సుజాతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షులకు సన్మానం



నూతన అధ్యక్షులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే

**కల్వకుర్తి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణ, మండల ఆర్యవైశ్య మహాసభ సంఘం నూ తనంగా ఎన్నికైన పట్టణ అధ్యక్షుడు వాస శేఖర్‌ను, మండల అధ్యక్షుడు గంధం కిరణ్ ప్రసాద్‌లను ఆదివారం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపి సంఘం తరుపున సేవా కార్యక్రమాలను చేపట్టి ఎంతో మందికి ఆదర్శంగా నిలువాలని సూచించారు. పేద ఆర్యవైశ్యులకు ప్రభుత్వ పథకాలు అందేవిధంగా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పొల్యూషన్ బోర్డ్ సభ్యులు ఠాకూర్ బాలాజీ సింగ్, మాజీ సర్పంచ్‌లు బృంగి ఆనంద్ కుమార్, యెన్నం భూపతి రెడ్డి, ఆర్యవైశ్య సంఘం ఆర్గనైజింగ్ కార్యదర్శి కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి ముత్యాలు, ఉపాధ్యక్షుడు దొంతు శ్రీనివాసులు, మార్కెట్ డైరెక్టర్‌లు రమాకాంత్ రెడ్డి, అలీ, సంఘం సభ్యులు నాయకులు కల్వ రమేష్, వీరేష్, మోహన్, శ్రీనివాసులు, మనోహర్, ప్రశాంత్, సత్యం తదితరులు పాల్గొన్నారు.

## సహాయక చర్యలు వేగవంతం చేయాలి

**మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ**

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:** నాగర్ కర్నూల్ జిల్లా ఎస్ఎల్‌బీసీ సొరంగం ప్రమాదంలో కొనసాగుతున్న రెస్క్యూ ఆపరేషన్ పై మహబూబ్‌నగర్ ఎంపీ డికె అరుణ ఎప్పటికప్పుడు వివరాలు ఆరా తీస్తున్నారు. నాగర్ కర్నూల్ జిల్లా ఉన్నతాధికారులతో ఫోన్లో మాట్లాడారు. టన్నెల్‌లో చిక్కుకుపోయిన వారి పరిస్థితిపై అందరిలో టెన్షన్ పెరుగుతున్న నేపథ్యంలో సహాయక చర్యలు వేగవంతం చేయాలని ఎంపీ ఆదేశించారు. 30 గంటలు దాటిన టెన్నెల్ లో చిక్కుకుపోయిన కార్మికుల ఆచూకీ దొరకలేదని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా ఎస్పీ, ఇతర ఉన్నతాధికారులతో మాట్లాడి రెస్క్యూ ఆపరేషన్, ప్రస్తుత పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. టన్నెల్‌లో చిక్కుకుపోయిన కార్మికులను బయటకు తెచ్చేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు ఎంపీ డికె అరుణకు నాగర్ కర్నూల్ ఎస్పీ వైభవ్ గైక్వాడ్ వివరించారు. టన్నెల్ లో చిక్కుకున్న కార్మికులను రక్షించే చర్యలు వేగవంతం చేయాలని ఎంపీ ఆదేశించారు.

## ఓఎంఆర్ షీట్ రాక విద్యార్థుల ఇబ్బందులు..

**ఆందోళన గురైన విద్యార్థుల తల్లిదండ్రులు**

లింగాల, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త: ఐదవ తరగతి ప్రవేశ పరీక్షలో ఓఎంఆర్ షీట్ రాకపోవడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళనకు గురయ్యారు. ఆదివారం సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 5,6,7,8,9 తరగతి విద్యార్థులకు ప్రవేశ పరీక్ష నిర్వహించగా 990 మంది విద్యార్థులకు గానూ 920 మంది విద్యార్థులు హాజరైనట్లు ప్రిన్సిపాల్ శ్రీనివాసులు తెలిపారు. ఈ పరీక్ష కేంద్రంలో దాదాపుగా 10 మంది విద్యార్థులకు ఓఎంఆర్ షీట్ రాకపోవడంతో పరీక్ష కేంద్రం నుంచి బయటకు పంపినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. దరఖాస్తు చేసుకునే సమయంలో 10 మంది విద్యార్థుల్లో కొందరు ఆదాయం రూ.2 లక్షలకు పైగా, మరికొందరు కుల ధృవీకరణ పత్రాలు తప్పుగా నమోదు చేయడంతో ఓఎంఆర్ షీట్ రాలేదన్నారు. విద్యార్థులు పరీక్ష రాయకుండా బయటకు రావడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళనకు గురయ్యారు. దరఖాస్తు చేసుకునే సమయంలో ఒకటికి, రెండుసార్లు చూసి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## వీరబ్రహ్మేంద్రస్వామి వార్షికోత్సవ వేడుకలు



ఆహ్వాన పత్రికను విడుదల చేస్తున్న ఎమ్మెల్యే

**వెల్దండ, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:** వెల్దండ మండల కేంద్రంలో వెలిసిన శ్రీ పోతులూరి వీరబ్ర హ్మేంద్రస్వామి 33వ వార్షికోత్సవ వేడుకలను ఈ నెల 26వ తేదీ బుధవారం నుంచి ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వహకులు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు మాట్లాడుతూ 26వ తేదీ ఉదయం 5 గంటలకు సుప్రభాతం 6గంటలకు పథకావిష్కరణ, 6గంటల 30 నిమిషాలకు అఖండ దీపారాధన, 7 గంటలకు విగ్నేశ్వర పూజ స్వామి వారి అభిషే కం, 8 గంటలకు నవగ్రహ పూజలు, 9 గంటలకు ఈశ్వరుని అభిషేకము, 10 గంటలకు స్వామి వారి పల్లకిపై ఊరేగింపు, 11 గంటలకు శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి గోవింద మాంబల కళ్యాణోత్సవం, మధ్యాహ్నం అన్న ప్రసాద్ వితరణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని విశ్వబ్రాహ్మణ సంఘం, ఆలయ కమిటీ నిర్వాహకులు అన్నారు.

**బ్రహ్మోత్సవ ఆహ్వాన పత్రికను ఆవిష్కరించిన ఎమ్మెల్యే**

ఈనెల26న మండలకేంద్రంలోని శ్రీశ్రీశ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయబ్రహ్మోత్సవాలు, కళ్యాణోత్సవ ఆహ్వాన పత్రికను ఆదివారం మండల కేంద్రంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో పిసిబి రాష్ట్రకమిటీ మెంబర్ బాలాజీ సింగ్, కాంగ్రెస్ నాయకులు వెల్దండ గ్రామ మాజీ సర్పంచ్ యెన్నం భూపతి రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, పురుషోత్తం చారి, రషీద్, తిరుపతి రెడ్డి, నాగేష్‌గౌడ్‌తో పాటు తదితరులు ఉన్నారు.

# రాజకీయ కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడడం తగదు

**రాజకీయంగా ఎదుర్కోవాలి కానీ, ఆస్తులపై దాడులు చేయించడం సరికాదు**

**అధికారం ఎవ్వరికి శాశ్వతం కాదు**

**బిఆర్ఎస్ జిల్లా నాయకులు కెటి తిరుపతయ్య, సింగిల్ విండో చైర్మన్ హనుమంత్ రెడ్డి**



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కెటి తిరుపతయ్య

**లింగాల ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:** అధికార పార్టీ నాయకులు రాజకీయ కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడడం తగదని బిఆర్ఎస్ జిల్లా నాయకులు కెటి తిరుపతయ్య, సింగిల్ విండో చైర్మన్ హనుమంత్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ జిల్లా నాయకులు మాట్లాడుతూ మండలంలోని అంబట్ పల్లి గ్రామంలో సింగిల్ విండో చైర్మన్ హనుమంత్‌రెడ్డి, తన తండ్రి వెంకట్ రెడ్డి సర్వే నెంబర్ 732 లో 20 గుంటల భూమిని ఓ వ్యక్తి దగ్గర కొనుగోలు చేసిన్నట్లు తెలిపారు. ఆ సర్వే నెంబర్‌లో ప్రహారీ గోడ నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. గ్రామంలోని కొందరు అధికార పార్టీకి చెందిన కాంగ్రెస్ నాయకులు అక్రమ నిర్మాణాలు చేపట్టారని తహసిల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు చేయగా జిల్లా, మండల సర్వేయర్లు సర్వే చేసి మార్కింగ్ వేశారు. మాకు సమయం ఇవ్వండి సర్వే చేయించుకొని, అక్రమంగా నిర్మించారని తెలితే నేనే కూల్చివేస్తానని చెప్పడంతో అధికారులు వెనుదిరిగారు. కానీ గ్రామంలోని అధికార పార్టీ నాయకుల ప్రోద్బలంతో ఎమ్మెల్యే, మంత్రులతో అధికారులపై ఒత్తిడి తెచ్చి శనివారం రాత్రి 4 గంటల సమయంలో ప్రహారీ గోడ నిర్మాణాలను తొలగించడం ఏమిటని ప్రశ్నించారు. పదేళ్ల అధికారంలో ఉన్నప్పుడు ప్రతిపక్ష నాయకులపై కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడ లేదన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపర్చిన హామీలను అమలు చేయడం లేదని ప్రశ్నిస్తే బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలపై దాడులు చేసి కేసులు పెట్టి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. స్థానికంగా ఉండి రాజకీయంగా ఎదుర్కోవాలని కానీ, ఆస్తులపై దాడులు చేయించడం, ప్రభుత్వ పథకాలు అమలు చేయాలని ప్రశ్నిస్తే ఆస్తులను కూల్చేస్తారా అని ప్రశ్నించారు. బిఆర్ఎస్ ఫ్లెక్సీలు చింపడం సరైనది కాదని, ఇంత నీచ రాజకీయాలు చేయడం మానుకోవాలన్నారు. స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ వాళ్ళకు ఓడిపోతామని భయం పుట్టిందని పేర్కొన్నారు. కార్యకర్తలపై ఎక్కడ దాడులు జరిగిన బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు కొనేటి తిరుపతయ్య, పర్వతాలు, బిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షులు అశోక్ రెడ్డి, నాయకులు శ్రీనివాసులు, నర్సింహ, జయంత్ రెడ్డి, హన్మంత్ నాయక్, మోహన్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్ బిజెపి నాయకులు తిరుపతి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలు

మొదటి పేజీ తరువాయి భాగం..

పూజలు నిర్వహించారు. దేవీలాల్ చౌహాన్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ గిరిజన తండాల్లో సంక్షేమం కోసం రోడ్డులు, వారి సంక్షేమం కోసం ప్రత్యేక దృష్టి సారించారన్నారు. గిరిజన భవనాల కోసం నిధులు గతంలో ఇచ్చిన ఖర్చు చేయలేదని, సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి వరకు పూర్తి చేయాలని, ఎమైనా నిధులు అవసరం ఉంటే ఇస్తానని అన్నారు. ముఖ్యంగా గిరిజనులు విద్యలో రాణించాలని, దాని కోసం ఉన్నత స్థితిలో ఉన్న వాళ్ళు వెనుకబడిన వారికి సహకారం అందించాలని, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇంకా ముదున్నార సంవత్సరాల కాలం నేను ఎమ్మెల్యేగా కొనసాగుతానని, ప్రతి తండాకు బిటి రోడ్డు సౌకర్యం కల్పిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఠాకూర్ బాలజీ సింగ్ మాట్లాడుతూ గిరిజనులు అన్ని రంగాల్లో రాణించాలని, గతంలో కంటే ఇప్పుడు విద్యా, ఉద్యోగ రంగాల్లో రాణిస్తున్నారన్నారు. అదే విధంగా సంత్ సేవాలాల్ సేన వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు సంజీవ్ నాయక్ మాట్లాడుతూ సంత్ సేవాలాల్ మహరాజ్ సేవలను, చరిత్రను, ఆయన లక్ష సాధన సంత్ సేవాలాల్ మన గిరిజన జాతి సంక్షేమ, సంప్రదాయం గురించి అవగాహన కల్పించి వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు బృంగి ఆనంద్ కుమార్, యెన్నం భూపతి రెడ్డి, నాయకులు గోళి సురేందర్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ లు, మాజీ కౌన్సిలర్‌లు, డాక్టర్ శివరాం, డాక్టర్ యశోదా భాయి, హన్మనాయక్, రమేష్‌నాయక్, గిరినాయక్, చందునాయక్, గిరిజన సంఘం నాయకులు, ఉద్యోగులు మహిళలు, గిరిజనులు యువతి యువకులు పాల్గొన్నారు.

## లేబర్ కోడ్‌లతో కార్మికుల హక్కులకు విఘాతం



సమావేశంలో మాట్లాడుతున్న కార్యదర్శి నరసింహ

**వనపర్తి క్రైమ్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త :** కేంద్రం నాలుగు లేబర్ కోడ్‌ల అమలుతో కార్మికుల హక్కులకు తీవ్ర విఘాతం కలుగుతుందని ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి నరసింహ అన్నారు. వనపర్తి ఏఐటీయూసీ జిల్లా కార్యాలయంలో శనివారం కే శ్రీరామ్ అధ్యక్షతన కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్మికులు దశాబ్దాలుగా పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్ర బిజెపి ప్రభుత్వం నాలుగు కోడ్ లుగా విభజించి ఏప్రిల్ ఒకటి నుంచి అమలుకు పూనుకుందన్నారు. పారిశ్రామికవేత్తలకు కార్మికుల శ్రమను దోచి పెట్టేందుకే కోడులను తెచ్చిందన్నారు. కోడ్‌లను అమలు చేస్తే కార్మికులు సమ్మె చేసే హక్కు కోల్పోతారన్నారు. ప్రస్తుతం కార్మికులు రోజుకి ఎనిమిది గంటలు పని చేస్తున్నారని 12 గంటలు పనిచేయవలసి వస్తుందన్నారు. వందమంది సభ్యులు ఉంటేనే సంఘం ఏర్పాటు చేసుకోవలసి వస్తుందన్నారు. గ్రామాలలో ప్రతి రంగంలో మంది కార్మికులు లభించరన్నారు. లేబర్ కోడ్‌ల అమలును దేశంలోని కార్మిక సంఘాలన్నీ వ్యతిరేకిస్తున్నాయన్నారు. బిజెపి కి అనుబంధ కార్మిక సంఘమైన బిఎంఎస్ కూడా రెండు కోడ్ల అమలను వ్యతిరేకిస్తోందన్నారు. కార్మికులు ఏఐటీయూసీ కింద సంఘటితమై పోరాడాలన్నారు. మార్చి 29, 30 తేదీల్లో ఏఐటీయూసీ క్లాసులను వనపర్తి లో నిర్వహించాలన్నారు. భవ నిర్మాణ కార్మిక సంఘం హమాలీ సంఘం జిల్లా మహాసభలను వనపర్తి లో జరపాలన్నారు. ఏఐటీయూసీకి జిల్లాలో చైతన్యవంతమైన బలమైన నాయకత్వం ఉందన్నారు. అసంఘటిత రంగంలోని కార్మికులను సమీకరించి కొత్త సంఘాలు ఏర్పాటు చేయాలన్నారు. ఇప్పటికే ఉన్న సంఘాలలో అధికంగా కార్మికులను చేర్చి బలోపేతం చేయాలన్నారు. జిల్లాలో ఏఐటీయూసీ అనుబంధ సంఘాల పరిస్థితిని సమీక్షించారు. ఏఐటియుసి వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి కే మోష ,ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు టి శ్రీహరి, ఉపాధ్యక్షుడు కే శ్రీరామ్, ఉప ప్రధాన కార్యదర్శి గోపాలకృష్ణ, సహాయ కార్యదర్శులు శ్యాంసుందర్, లక్ష్మమ్మ, గౌరవ అధ్యక్షులు భరత్ తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ల బడ్జెట్‌కు వ్యతిరేకంగా ఆందోళన చేద్దాం : జయలక్ష్మి




మాట్లాడుతున్న జయలక్ష్మి

**మహబూబ్‌నగర్ , ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:** కార్పొరేట్ వ్యవస్థలకు, సంస్థలకు, వ్యక్తులకు అనుకూలంగా ఉన్న బడ్జెట్‌కు వ్యతిరేకంగా గ్రామస్థాయిలో నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి జయలక్ష్మి పిలుపునిచ్చారు. సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘాల జిల్లా కమిటీల ఆధ్వర్యంలో సిఐటియు జిల్లా కార్యాలయంలో కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌కు వ్యతిరేకంగా సెమినార్ నిర్వహించారు. దీనికి సిఐటియు జిల్లా అధ్యక్షులు దిప్లా నాయక్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పి.జగన్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిఐటియు రాష్ట్ర కార్యదర్శి పి. జయలక్ష్మి హాజరై ప్రసంగిస్తూ కార్మికుల కనీస వేతనాల పెంపుదలకు గాని ఇతర శ్రామిక ప్రజల ఆదాయాల పెరుగుదలకు గాని బడ్జెట్లో ఎటువంటి ప్రతిపాదనలు లేవని, పైగా యాజమాన్యాలు తెచ్చిన లేబర్ కోడ్ల అమలు జరపాలని, సరళీకృత విధానాల మరింత వేగవంతం చేయాలని బడ్జెట్లో ప్రతిపాదించారని, 12 గంటల పని విధానం పై ఇటీవల కార్పొరేట్లు పదేపదే మాట్లాడుతున్నారని, క్షేత్రస్థాయిలో సేవలు అందించే ఆశలు, అంగన్‌వాడి , వివోఏలు, మధ్యాహ్నం భోజనము, తదితర స్కీమ్ వర్కర్ల అవసరాలకు అనుగుణంగా కేటాయింపులు చేయలేదన్నారు. వారి కనీస వేతనాల విషయమై బడ్జెట్ కేటాయించలేదని, కార్మిక సంఘాల 26000 వేల వేతనం ఇవ్వాలని అడుగుతుంటే రోజుకు 178 రూపాయల వేతనం సరిపోతుందని మోడీ మాటలు విస్మయం కలిగిస్తున్నాయన్నారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధరలు చట్టబద్ధం చేసే ఎమ్మెస్పీ చట్టం తెచ్చేదే లేదని, రైతుల ఆత్మహత్యల నివారణకు బడ్జెట్ కేటాయించలేదని, సబ్సిడీల కోత పెట్టి ధరల పెరుగుదలకు కారణమయ్యే బడ్జెట్ ను తీవ్రంగా వ్యతిరేకించాలన్నారు. కార్మిక కర్షక వ్యవసాయ కూలీల ఐక్యతతో ఈ బడ్జెట్ ను వ్యతిరేకిస్తూ గ్రామస్థాయి నుంచి పోరాటాలు చేయాలని ఆమె పిలుపునిచ్చారు. బడ్జెట్‌ను సవరించి కార్మిక కర్షక ప్రజానుకుల బడ్జెట్ లు రూపొందించాలని, తెలంగాణకు బడ్జెట్లో తగిన మోతాదులో నిధులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇందులో సిఐటియు జిల్లా సీనియర్ నాయకులు కిల్లె గోపాల్, జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి మాట్లాడుతూ కార్మిక కర్షక వ్యవసాయ కూలీలంతా బడ్జెట్ కు వ్యతిరేకంగా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఇందులో రాజ్‌కుమార్, చంద్రకాంత్, వీరాంజనేయులు, గోనెల ఆంజనేయులు, సాధన, మహాలక్ష్మి, భాగ్య ,భగవంతు, కేశవులు, సావిత్రి, పద్మ, సాయిలు, విష్ణు పాల్గొన్నారు

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



గురువులను సన్మానిస్తున్న పూర్వ విద్యార్థులు

**చిన్న చింతకుంట, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త :** మండలంలోని వడ్డేమాన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1994 95లో 10వ తరగతి చదువుకుని 30 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా పూర్వ విద్యార్థులు ఒక్క చోటికి చేరి ఆనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఆదివారం పూర్వ విద్యార్థులు చదువుకున్న ప్రభుత్వ పాఠశాలలో పూర్వ విద్యార్థులందరూ కలిసి చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుని ప్రస్తుతం వారి వారి పనులను ఒకరినొకరు తెలుసుకొని సంతోషంగా గడిపారు. ఆనాడు తమకు విద్యా బుద్ధులు నేర్పిన మహమ్మద్ యూసుఫ్, బెల్లం సాయిలు గురువులను సన్మానించుకుని వారి ఆశీస్సులు పొంది ఘన సన్మానం చేశారు. ఆనాడు చదువుకున్న స్నేహితులందరం ఎక్కడ ఉన్నా మనతో పాటు చదువుకున్న స్నేహితులు ఆపద సమయంలో చేయూతను అందించేందుకు ముందుకు రావాలని పూర్వ విద్యార్థులు చర్చించుకున్నారు. తమతో పాటు చదువుకున్న స్నేహితుడు ఖదీర్ కూతురు అనారోగ్యంతో బాధపడుతుండగా స్నేహితులందరూ కలిసి 50 వేలు ఆర్థిక సాయం అందజేశారు. 30 సంవత్సరాల క్రితం పదవ తరగతి చదువుకున్న స్నేహితులను కలుసుకునేందుకు లండన్ నుంచి సుకుమార్ తరలివచ్చి స్నేహితులందరితో కలిసిమెలిసి సంతోషంగా గడిపారు. ఆనాడు పదవ తరగతి వరకు చదువుకున్న మిత్రులందరూ ఒక చోటికి చేరడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని సుకుమార్ తెలిపారు. పూర్వ విద్యార్థులందరూ ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ సంతోషంగా గడిపారు. పాఠశాల జిహెచ్‌ఎం నరేందర్ ను పూర్వ విద్యార్థులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## పలు శుభకార్యాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి



సత్యనారాయణ కుమారుడి నిశ్చితార్థంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఆల

**భూత్పూర్, ఫిబ్రవరి 23,ప్రభాతవార్త :** దేవరకద్ర అసెంబ్లీ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ఆదివారం జరిగిన పలు శుభకార్యాల్లో పాల్గొన్నారు. భూత్పూర్ పట్టణ మున్సిపల్ పరిధిలోని గోప్లాపూర్‌కు చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మేకల సత్య నారాయణ కుమారుడి నిశ్చితార్థం ఆదివారం నిర్వహించగా, మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి హాజరై శుభాకాంక్షలు తెలిపారు. ఇదే రోజు ఓ ఫంక్షన్‌హాల్‌లో జరిగిన భూత్పూర్ పట్టణానికి చెందిన ఫొటోగ్రాఫర్ మోతె వెంకటరమణ-మోతె పద్మల తనయ, మాజీ జెడ్పీటీసీ రాచూరి చంద్రమౌళి మనుమరాలు శ్రావణి-పవన్‌ల వివాహ వేడుకలకు మాజీ ఎమ్మెల్యే ఆల హాజరై నూతన వధూవరుల్ని ఆశీర్వదించారు. భూత్పూర్ మండలం అన్నాసాగర్‌లో కారూర్ రాఘవేందర్ నూతన గృహవాస్తు పూజలోను, ఇదే గ్రామంలోని డబుల్ బెడ్ ఇళ్లలో చాకలి మురళి కూతురి డోలారోహణ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్యే ఆల వెంట మాజీ మున్సిపల్ చైర్మన్, బీఆర్ఎస్ భూత్పూర్ మండలపార్టీ అధ్యక్షుడు సత్తూర్ బస్వరాజ్‌గౌడ్, టి మురళీధర్‌గౌడ్-భవాని దంపతులు, తూము శ్రీనివాస్‌రెడ్డి, మేకల సత్యనారాయణ, సత్తూర్ నారాయణగౌడ్, ఆకుల వెంకటయ్య, సత్తూర్ అశోక్‌గౌడ్, బాల్‌రెడ్డి, మేకల గౌరయ్య, గడ్డం యాదయ్య, బోల శేఖర్ తదితరులున్నారు. మాజీ జెడ్పీటీసీ రాచూరి చంద్రమౌళి మనుమరాలు శ్రావణి-పవన్ నూతన దంపతుల వివాహానికి మాజీ ఎంపిపి కదిరే శేఖర్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర నాయకుడు సుదర్శన్‌రెడ్డి తదితరులు హాజరై నూతన వధూవరుల్ని ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు.

## భక్తిశ్రద్ధలతో కాలభైరవ విగ్రహ ప్రతిష్టాపన

**ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్**



**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:** మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని న్యూ మోతినగర్‌లో శ్రీశ్రీ శ్రీ కాలభైరవస్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలు నిర్వాహకులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ మంత్రి వెంట ముడా మాజీ చైర్మన్ గంజి వెంకన్న ఉన్నారు.

## దేవాలయ అభివృద్ధికి అన్ని విధాల కృషి

**-నూతన ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభించిన చైర్మన్ సందీప్ రెడ్డి**

**వెల్దండ, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:** సప్త గుండాలు వెలిసిన శ్రీ గుండాల అంబ రామలింగేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధికి అన్ని విధాల కృషి చేస్తున్నామని దేవాలయ చైర్మన్ సందీప్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో 25 కే.వి విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్, 12 విద్యుత్ స్తంభాలను అందజేయడంతో ఆదివారం ఆలయ ఈఓ ప్రసాద్‌తో కలిసి చైర్మన్ సందీప్ రెడ్డి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఈనెల 25 ఉండే దేవాలయ బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ తాలూకా కిసాన్ సెల్ అధ్యక్షులు పర్వత్ రెడ్డి, దేవాలయ వైస్ చైర్మన్ అరుణ్ కుమార్, పాలకమండలి సభ్యులు అంజయ్య, లింగం, తిరుపతయ్య, మల్లయ్య ఆలయ అర్చకులు శివప్రసాద్ శర్మ, సంతోష్ శర్మ, నరహరి శర్మ, సురేష్ శర్మతో పాటు విద్యుత్ సిబ్బంది నాగేష్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## రాష్ట్ర స్థాయిలోనూ రాణించాలి..

**మక్తల్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:** మార్చి 7 నుంచి 9 వరకు హైదరాబాదులోని ఉస్మానియా యూనివర్సిటీలో జరిగే రాష్ట్ర స్థాయి మౌంటెన్ సైక్లింగ్ పోటీల్లోనూ జిల్లా క్రీడాకారులు విశేషంగా రాణించాలని సైక్లింగ్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.గోపాలం అన్నారు. ఇటీవల మక్తల్ పట్టణంలో నిర్వహించిన జిల్లా స్థాయి మౌంటెన్స్ సైక్లింగ్ పోటీల్లో గెలుపొంది రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన శ్రావణి, అఖిల, గాయత్రి, గణేష్, మల్లేశ్వరి, పల్లవి, సాక్షిత, రోహిత్, శివకుమార్, శ్రీపాద, త్రివేణి, పరశురాములు, అనూష, రమేష్, రాథోడ్ రవి, రాఘవేందర్, కార్తికేయలను ఆదివారం మక్తల్ పట్టణంలో ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో పీఈటీలు రమేష్ కుమార్, మీనాకుమారి, గాయత్రి పాల్గొన్నారు.

## వనపర్తి హిందూ వాహినిని అభినందించిన జిల్లా ఎస్పీ గిరిధర్



**వనపర్తి క్రైమ్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త :** శివాజీ జయంతి శోభాయాత్ర సందర్భంగా ఎటువంటి శబ్ద కాలుష్యం లేకుండా సాంస్కృతిక కార్యక్రమాలతో శోభాయాత్రను ఘనంగా నిర్వ హించినందుకు ఎస్పీని హిందూ వాహిని జిల్లా అధ్యక్షుడు అరుణ్ పట్టణ అధ్యక్షుడు నందుకు అభినందనలు తెలిపారు. ఇక ముందు జరిగే వినాయక చవితి ఉత్సవాలలో, నిమజ్జన కార్యక్ర మాలో కూడా డిజె లాంటివి శబ్ద కాలుష్యాన్ని నివారించి సాం స్క ృతిక కార్యక్రమాలు భజనలు ,చెక్కభజన, కోలాటం వంటి ప్రోత్సహించాలని సూచించారు. అదేవిధంగా ప్రతి ఒక్కరికి సామాజిక బాధ్యత చేపట్టాల్సిన అవసరం ఉందని ఈ సంద ర్భంగా గుర్తు చేశారు. వ్యక్తిగత అభివృద్ధి పెంపొందించుకుంటూ సమాజ సేవలో పాల్పంచుకోవాలని సూచించారు. ఈ సమా వేశం తర్వాత వనపర్తి జిల్లా ప్రజల భద్రతను కాపాడుతున్న, గంజాయి డ్రగ్స్ పై ఉక్కుపాదం మోపుతున్న ఎస్పీ రావుల గిరిధర్‌ను శాలువాతో సన్మంచిన యువకులు ఎస్పీని సన్మానించిన వారిలో అరుణ్, నంద, మల్లికార్జున్, అఖిల్, దివాకర్ ఉన్నారు.

## భక్తిశ్రద్ధలతో శివ దీక్ష ఇరుముడి

**బిజినేపల్లి ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:** పాలెం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ సన్నిధిలోని శివాలయం ఆదివారం శివ నామస్మరణతో మార్మోగింది. పాలెం శివ దీక్షాపరులు జ్యోతిర్ముడి భక్తి కార్యక్రమం గురుస్వాములు పొట్టేపు భీమయ్య శివకుమార్ రవి ఆధ్వర్యంలో కొనసాగింది. శివనామ స్మరణ మధ్య శివ దీక్ష స్వాములు భక్తిశ్రద్ధల మధ్య జ్యోతిర్ముడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రత్యేక పూజలు, శివనామస్మరణతో శ్రీశైలం పుణ్యక్షేత్రానికి స్వాములు బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా కొట్టెపు కలమ్మ, సుగుణమ్మ, బుచ్చన్న దంపతులు భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు శివ స్వాములు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**భూత్పూర్, ఫిబ్రవరి 23,ప్రభాతవార్త :** భూత్పూర్-హైదరాబాద్ జాతీయ రహదారి-44లో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో భూత్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని అమిస్తాపూర్‌కు చెందిన కుర్వ డబ్బ రాజు(43) మృతి చెందాడు. రాజు మోటార్‌బైక్‌పై వెళ్తుండగా టైర్ పగిలి రోడ్డుపై ఉన్న డివైడర్‌ను ఢీకొట్టగా రాజు బలమైన తీవ్రగాయాల పాలై అక్కడికక్కడే రోడ్డుపై మృతిచెందినట్లు మహబూబ్‌నగర్ రూరల్‌పోలీస్ ఎస్సై తెలిపారు. శవాన్ని శవ పరీక్షల నిమిత్తం జిల్లా ప్రధానాసుపత్రికి తరలించినట్లు రూరల్ ఎస్సై విజయ్‌కుమార్ తెలిపారు.

## మున్నూరు కాపు పటేల్ యూత్ ఫోర్స్ జిల్లా అధ్యక్షుడిగా కొత్త గణేష్ నియామకం



నియామకపత్రం అందిస్తున్న రాష్ట్ర అధ్యక్షుడు కొత్త లక్ష్మణ్

**గద్వాల, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త :** మున్నూరు కాపు యూత్ ఫోర్స్ జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షునిగా గద్వాల జిల్లా కేంద్రానికి చెందిన కొత్త గణేష్‌ను రాష్ట్ర అధ్యక్షుడు కొత్త లక్ష్మణ్ ఆదివారం నియామక ఉత్తర్వులు అందజేశారు. మున్నూరుకాపు ప్రజా ప్రతినిధుల సమావేశం హైదరాబాదులోని మియ్యాపూర్‌లో జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర యూత్ ఫోర్స్ అధ్యక్షుడు కొత్త లక్ష్మణ్ చేతుల మీదుగా గద్వాల జిల్లా కన్వీనర్‌గా కొత్త గణేష్ నియమాకపత్రం ఇవ్వడం జరిగింది. గద్వాలలో యూత్‌ఫోర్స్ కార్యక్రమాలు సక్రమంగా జరుగడంలేదని, అందుకోసం కొత్తగణేష్‌ను నియమించినట్లు రాష్ట్రఅధ్యక్షుడు కొత్త లక్ష్మణ్ తెలిపారు. ఈ సమావేశంలో మున్నూరు కాపు సంఘం రాష్ట్ర నాయకులు శేషం పల్లి నర్సింహులు, టిఎన్జిఓ రాష్ట్ర నాయకులు డి. విఠల్, మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండ దెయవయ్య, పటేల్ యూత్ ఫోర్స్ రాష్ట్ర అధ్యక్షుడు కొత్త లక్ష్మణ్, జైపాల్ రెడ్డి, రమేష్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## పలు వివాహ వేడుకలకు హాజరైన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఆర్.కిషోర్


వివాహ వేడుకలో పాల్గొన్న చైర్మన్ నీలి శ్రీనివాసులు, కిషోర్, రవి ప్రకాష్

**గద్వాల, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త :** జోగులాంబ గద్వాల జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనివాసులు, మాజీ చైర్మన్ జంబు రామన్ గౌడ్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఆర్ కిషోర్ కుమార్, జోగులాంబ ఆలయ మాజీ చైర్మన్ రవి ప్రకాష్ గౌడ్‌లు ఆదివారం వివిధ వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూ, వరులను అక్షింతలు వేసి వారిని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. గద్వాల జిల్లా కేంద్రంలోని జరిగిన జోగులాంబ గద్వాల జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబు రామన్ గౌడ్, అన్న కూతురు విశ్వనాథ్ గౌడ్ వెడ్స్ శాంతిల వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులకు తలంబ్రాలు వేసి ఆశీర్వదించారు. ఆదివారం కర్నూలు జిల్లా కేంద్రంలోని జరిగిన సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు అడ్వకేట్ వెంకటస్వామి కుమార్తె సాయి కృష్ణ, వెడ్స్ స్రవంతిల వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులకు తలంబ్రాలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన గురుకుల పాఠశాల ప్రవేశ పరీక్షలు

**97.17 శాతం విద్యార్థులు పరీక్షలకు హాజరు**


పరీక్షా కేంద్రాలను సందర్శిస్తున్న జిల్లా కలెక్టర్

**వనపర్తి టౌన్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త :** గురుకుల పాఠశాలల్లో ప్రవేశానికి నిర్వహించిన ప్రవేశ పరీక్షలు ప్రశాంతంగా ముగిసినట్లు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు. 2025-26 విద్యా సంవత్సరానికి 6వ తరగతిలో గురుకుల పాఠశాలల్లో ప్రవేశం కొరకు 5వ తరగతి విద్యార్థులకు ఆదివారం 9 పరీక్ష కేంద్రాలో ప్రవేశ పోటీపరీక్షలు నిర్వహించారు. వనపర్తిజిల్లాలో మొత్తం 5047 విద్యార్థులు ప్రవేశ పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా 4904 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు అవ్వగా 143 మంది గైర్హాజరు అయ్యారు. 97.17 శాతం విద్యార్థులు పరీక్షలు రాశారు. జిల్లా కలెక్టర్ మర్రికుంట లోని గిరిజన గురుకుల పాఠశాల, బాగవరం తాండా వద్ద అనుస్ జూనియర్ కళాశాల ను సందర్శించి పరీక్షల నిర్వహణను పరిశీలించారు. పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు కల్పించిన వసతులను పరిశీలించారు.

## 40 వివాహ వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే కృష్ణ


వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి

**గద్వాల, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త :** గద్వాల నియోజకవర్గం కె.టి దొడ్డి, గద్వాల, మల్దకల్ మండలాల పరిధిలోని వివిధ గ్రామాలతో పాటు గద్వాల పట్టణంలో రాయచూరు జిల్లా కేంద్రంలో జరిగిన సుమారు 40 వివాహ వేడుకలలో హాజరై నూతన వధూవరులను గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి అక్షంతలు వేసి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా గద్వాల జిల్లా కేంద్రంలోని జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ జంబు రామన్ గౌడు కుమార్తె వివాహ వేడుకలలో హాజరైన నూతన వధూవరులను ఎమ్మెల్యే అక్షింతలు వేసి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే వెంటనే మాజీ వైస్ ఎంపీపీ వీరన్న, నాయకులు రఘు వర్ధన్ రెడ్డి, నవీన్ రెడ్డి, చంద్రశేఖర్, నారాయణ, శేఖర్ రెడ్డి, రాజేష్ ,తిమ్మారెడ్డి, శ్రీధర్, ఆంజనేయులు, శేఖర్ రెడ్డి, రంగారెడ్డి, భీమ నాయుడు, వీరేష్ , గోపి, పవన్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## టీజీసెట్ 2025 పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు


పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

**గద్వాల, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త :** జోగులాంబ గద్వాల జిల్లాలో టీజీసెట్ 2025 గురుకుల ప్రవేశ పరీక్షల సందర్భంగా ఎర్రవల్లి లోని తెలంగాణ రాష్ట్ర గురుకుల పాఠశాల జూనియర్ కళాశాల (బాలురు), ఇటిక్యాల లోని తెలంగాణ రాష్ట్ర గురుకుల పాఠశాల జూనియర్ కళాశాల (సీఓఈ బాలురు) పరీక్షా కేంద్రాలను ఆదివారం జిల్లా అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. పరీక్షా నిర్వహణ తీరును సమీక్షిస్తూ, కేంద్రాల్లో ఉన్న సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పరీక్షా కేంద్రాల్లో నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని, మార్గదర్శకాలను అనుసరించి పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రామాంజనేయులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన గురుకుల ప్రవేశ పరీక్ష



**ఇటిక్యాల, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో గురుకుల విద్యాలయాలలో విద్యార్థులు విద్యను అభ్యసించేందుకు గాను 5వ తరగతి నుండి 9వ తరగతి వరకు ఆదివారం నిర్వహించిన ప్రవేశ పరీక్ష ప్రశాంతం గా ముగిసింది. మండల పరిధిలోని ఎర్రవల్లి చౌరస్తాలో గల ఐజకు చెందిన సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను. అదేవిధంగా ఇటుకల మండల కేంద్రంలో గల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలోని పరీక్ష కేంద్రాలను జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ నర్సింగ్ రావు పరిశీలించారు. ప్రవేశ పరీక్ష నిర్వహణ, సదుపాయాలు వంటివి ఆయన పరిశీలించి పకడ్బందీగా ప్రవేశపరక్షణ నిర్వహించాలని ప్రిన్సిపాల్‌లను ఆదేశించారు. ఇటిక్యాల మండల కేంద్రంలో 829 మంది విద్యార్థులకు గాను 814 మంది హాజరు కాగా 15 మంది విద్యార్థులు గైరాజరైనట్లు ప్రిన్సిపాల్ సురేష్ తెలిపారు. అదేవిధంగా ఎర్రవల్లిలో గల గురుకుల పాఠశాల పరీక్ష కేంద్రంలో 391 మందిని కేటాయించగా 378 మంది హాజరైనట్లు 13 మంది గైరాజరైనట్లు ప్రిన్సిపాల్ రామాంజనేయుడు తెలిపారు.

## ముస్లింలపై ఉన్న కపట ప్రేమ బిజెపి నైజం బయటపడింది

**ముస్లిం జేఏసీ అధ్యక్షుడు, అయూబ్ ఖాన్**


అమరచింతలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ముస్లిం జేఏసీ నాయకులు, అయూబ్ ఖాన్

**అమరచింత,ఫిబ్రవరి23 ప్రభాతవార్త :** భారతదేశం లౌకిక దేశం అని గొప్పలు చెప్పుకుంటున్న బిజెపినాయకులు ముస్లింల పట్ల బిజెపి కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు పెను ప్రమాదకరంగా ఉన్నాయని అమరచింత ముస్లిం జేఏసీ అధ్యక్షుడు, అయూబ్‌ఖాన్ అన్నారు. ఆదివారం అమరచింత మున్సిపల్ కేంద్రంలోని ముస్లిం జేఏసీ అధ్యక్షుడు, అయూబ్ ఖాన్ నివాస గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణలో ముస్లిం మైనార్టీలను బీసీ లో చేరుస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడంతో కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ఆక్షేపించడం అన్యాయమన్నారు. 2016సంవత్సరంలో జస్టిస్‌రంగనాథ్ మిశ్రాకమిషన్ సిఫార్సుల మేరకు గత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్ కల్పించాలని చెప్పడంతో ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్ కల్పించాలని ఆయన అన్నారు. విద్య ఆర్థిక రాజకీయ ఉద్యోగ సామాజిక రాజకీయ రంగాలలో వెనుకబాటుకు గురవుతున్న ముస్లింలను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీ లో చేరుస్తామని చెప్పడంతో జీర్ణించుకోలేని బిజెపి నాయకులు రాష్ట్ర ప్రభుత్వం పై అసత్య ఆరోపణలు చేయడం సిగ్గుచేటని ముస్లింలపై ఉన్న కపట ప్రేమ బిజెపి నిజస్వరూపం బట్టబయలైందని ఆయన అన్నారు. ఇప్పటికైనా ముస్లింలపై చేసిన వ్యాఖ్యలను వెంటనే విరమించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం జేఏసీ నాయకులు తౌఫిక్, నబి, భాష, దస్తగీర్, నిస్సార్, తౌఫిక్, ఫయాజ్ పాల్గొన్నారు.

## కార్పొరేట్ కాలేజీలో విద్యార్థుల ఆత్మహత్యలపై విచారణ జరపాలి

**పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షుడు వెంకటేష్**



అమరచింత మండలంలోని నందిమల్ల గ్రామంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న పిడిఎస్‌యు నాయకులు

**అమరచింత, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త :** హైదరాబాదులో కార్పొరేట్ కాలేజీలో చదువుతున్న విద్యార్థుల ఆత్మహత్యలపై ప్రభుత్వం పూర్తిగా సమగ్ర విచారణ జరపాలని పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షుడు వెంకటేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం అమరచింత మండలంలోని నందిమల్ల గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, హైదరాబాదులో శ్రీ చైతన్య, నారాయణ వీటితోపాటు వివిధ కార్పొరేట్ కాలేజీలలో చదువుతున్న విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా యాజమాన్యం స్పందించడం లేదని అనేకమార్లు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఆందోళన చేసిన యాజమాన్యం స్పందించకపోవడం బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులు ఆత్మహత్యలపై పూర్తిగా ప్రభుత్వం కమిటీ వేసి విచారణ జరపాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే శ్రీ చైతన్య, నారాయణ కాలేజీలో యాజమాన్యాల ఒత్తిడి వల్ల ఆత్మహత్యలు చేసుకున్న విద్యార్థులకు కాలేజి యాజమాన్యం చనిపోయిన కుటుంబాలకు 50 లక్షలు పరిహారం ఇవ్వాలని అలాగే కాలేజీ గుర్తింపును రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి తెలంగాణ రాష్ట్రంలో కార్పొరేట్ సంస్థల కాలేజీల పై రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని లేనిచో పిడిఎస్‌యు ఆధ్వర్యంలో ఆందోళనకు సిద్ధమవుతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దీవెన కుమార్ ,సాయికుమార్ ,శివ ,రాఘవేంద్ర ,అనిల్ ,ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్న మటన్ షాప్ యజమానులు

**- నాణ్యత పాటించకపోతే చర్యలు తప్పవు... - పశువైద్యాధికారి డాక్టర్ నాగరాజు**


మాంసం షాపుల వద్ద తనిఖీలు నిర్వహిస్తున్న పశువైద్యాధికారి నాగరాజు

**కల్వకుర్తి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలోని మటన్ మార్కెట్‌లో, పాలమూరు చౌరస్తాలో నిర్వహిస్తున్న మటన్ షాపులపై నాణ్యత ప్రమాణాలు పాటించకుండా ఇష్టానుసారంగా జబ్బు పడిన, బక్క చిక్కిన మేక గొర్రెలను విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మాంసం విక్రయదారులు నాణ్యత ప్రమాణాలను పాటించకపోతే చర్యలు తప్పవని పశు వైద్యాధికారి డాక్టర్ నాగరాజు హెచ్చరించారు. ఆదివారం పలు మటన్ షాపులలో డాక్టర్ నాగరాజు మాంసాన్ని పరిశీలించారు. పాలమూరు చౌరస్తాలో మటన్ విక్రయిస్తున్న రమేష్, నిరంజన్‌లు మేక మాంసానికి గొర్రె పొట్టేలు అని విక్రయిస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శుభ్రమైన మాంసం అని ముద్ర వేసిన తర్వాతే ప్రజలకు విక్రయించాలని అన్నారు. కబేళాల్లో కోసిన మేకలు గొర్రెల మాంసాన్ని వాటిని దుకాణాల్లో విక్రయించాలని తెలిపారు. మాంసం దుకాణాల్లో పరిశుభ్రత పాటించాలని, వ్యర్థాలను దూరంగా పారబోయాలని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న రెండు షాపులకు నోటీసులు జారీ చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఇటీవల మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ షేక్ మటన్ వ్యాపారుల కేంద్రాలను సందర్శించి నాణ్యతను పాటించకపోతే చర్యలు తప్పని హెచ్చరించారు. అయిన మటన్ వ్యాపారం నిర్వహించే వారిలో ఎలాంటి చలనం లేదు.

## విద్యార్థుల అపూర్వ కలయిక


వెల్టూరు హైస్కూల్లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**ఉప్పునుంతల, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త :** చిన్ననాటి జ్ఞాపకాలు, విద్యాభ్యాసంలో ఎదుర్కొన్న ఒడిదుడుకులను జ్ఞాపకం చేసుకుంటూ.. ప్రస్తుతం ఉన్న స్థితిగతులను ఒకరికి ఒకరు చెప్పుకుంటూ ఆనందాన్ని వెల్లి బుచ్చున్నారు. విద్యాభ్యాసంలో బోధించిన గురువులను గౌరవిస్తూ వారిసూచన, సహకారంతోనే ఈస్థాయికి ఎదిగామని వారు గురువులను గౌరవంగా శాలువాలతో ఘనంగా సన్మానించారు. మండల కేంద్రమైన ఉప్పునుంతల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2003,2004సంవత్సరంలో ఉన్నత స్థాయి విద్యను పూర్తిచేసి వివిధ పదవులలో,వివిధహోదాలలో ఉన్న పలువురు ఆదివారం జరిగిన ఆత్మీయసమ్మేళనంలో ఒకరినొకరు ఆలింగనం చేసు కొని పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. విద్యాభ్యాసంలో విద్యనందించిన గురువులు కట్టగోపాల్‌రెడ్డి, దామోదర్‌రెడ్డితోపాటు గురువులను శాలువాలతో సన్మానించారు. పూర్వ విద్యార్థులు ఐడిపిఎల్‌బాలనగర్ ఎస్సై అంతటి రాజేష్‌గౌడ్‌తో పాటు 40 మంది వరకు పూర్వ విద్యార్థులు హాజరయ్యారు.

**వెల్టూర్‌లో..** వెల్టూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2005,2006 సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు ఆదివారం వెల్టూరు పాఠశాల ఆవరణలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరుపుకున్నారు. విద్యనందించిన గురువులు విశ్రాంతి మండల విద్యాశాఖాధికారులు ఎల్లారెడ్డి, అర్జున్‌రావు, ఉపాధ్యాయులు శిరీష, శేఖర్, సత్యనారాయణ, సాంబశివరెడ్డిని పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించి పాదాభివందనాలు చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు దాదాపు 60 హాజరయ్యారు.

## గొప్ప సంఘ సంస్కర్త సంత్ గాడ్గే బాబా

**బిసి జాగృతి సేన వ్యవస్థాపక అధ్యక్షుడు బూరుగుపల్లి కృష్ణ యాదవ్**


బాబా చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

**జడ్చర్ల ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:** స్వచ్ఛ భారత్‌కు నాంది పలికిన గొప్ప సంఘ సంస్కర్త సంత్ గాడ్గే బాబా అని బిసి జాగృతి సేన వ్యవస్థాపక అధ్యక్షుడు బూరుగుపల్లి కృష్ణ యాదవ్ అన్నారు. సంత్ గాడ్గే బాబా జయంతిని పురస్కరించుకొని జడ్చర్ల పట్టణంలోని బిసి జాగృతి సేన కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహారాష్ట్రలో పూలే తర్వాత సమాజంలోని అసమానతలను రూపుమాపి సమసమాజ నిర్మాణం కోసం ప్రజలలో చైతన్యం నింపడంతో పాటు సేవా కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. ప్రజల్లో గూడు కట్టుకున్న మూఢ నమ్మకాలను దూరం చేయడానికి దాతల సహకారంతో విద్యాలయాలు ఏర్పాటు చేసి పేదలకు నాణ్యమైన విద్యను అందించడంతోపాటు, అనాథలకు, అనార్థులకు అన్న వస్త్రాలు, రోగులకు వైద్యం, నిస్సహాయులకు ఆవాసం కల్పించడంతోపాటు, పారిశుద్ధ కార్యక్రమాలు చేపట్టి ప్రజలలో చైతన్యం కలిగించిన గొప్ప సంఘ సంస్కర్త సంత్ గాడ్గే బాబాని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ దళిత్ ముస్లిం సొసైటీ జాతీయ అధ్యక్షులు ఫకీర్ జహంగీర్, బిసి జాగృతి సేన మండలప్రధాన కార్యదర్శి గొడుగు నర్సిములు, నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి లింగంపేట్ శేఖర్ జిల్లా నాయకులు గోపాల్, మండల్ వర్కింగ్ ప్రెసిడెంట్ గోపాల్, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గంగాపూర్ బీమ్ రాజ్, టౌన్ ప్రధాన కార్యదర్శి వెంకటేష్, మండల సహాయ కార్యదర్శి చెన్నయ్య, మహేష్, చాపల శ్రీనివాస్ రమేష్ పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య విద్యార్థి ఉన్నత విద్యకు ఆర్థిక సహాయం


ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

**కల్వకుర్తి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణానికి చెందిన ఆర్యవైశ్య విద్యార్థి భూశెట్టి బద్రీనాథ్ హైదరాబాద్‌లోని స్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ చదువుతున్నాడు. తన చదువుకు ఆర్థికంగా సహాయం అందించాలని వాసవి సేవా ట్రస్ట్ అధ్యక్షులు కొండూరు గోవర్ధన్‌ను ఆశ్రయించారు. తక్షణమే స్పందించి వాసవి సేవా ట్రస్ట్ ద్వారా రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని ఆదివారం విద్యార్థి భూశెట్టి బద్రీనాథ్‌కు అందించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షులు కొండూరు గోవర్ధన్, ప్రధాన కార్యదర్శి చిగుల్లపల్లి శ్రీధర్, కోశాధికారి నారాయణ రాజు, ట్రస్ట్ సభ్యులు చిదిరే శ్రీనివాస్, బాదంరాఘవేందర్, మారంరాకేష్ పాల్గొన్నారు.

## కొడంగల్‌లో ఉచిత కంటి వైద్య శిబిరం

**మద్దూర్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త :** కొడంగల్ నియోజకవర్గ కేంద్రంలో ప్రభుత్వ దవాఖాన దగ్గర ఉచిత కంటి వైద్య శిబిరం ఈనెల 24వ తేదీ సోమవారం రోజు నిర్వహిస్తున్నట్లు డా. హరినాథ్ నెహ్రూ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి ఒంటిగంట వరకు ఈ కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలియజేశారు. ఈ కంటి వైద్య శిబిరానికి వచ్చేటప్పుడు ఆధార్ కార్డు లేదా రేషన్ కార్డు తీసుకోని రావాలని మద్దూరు మండల పరిధిలోని ఆయా గ్రామాల ప్రజలను ఆయన కోరారు. ఆపరేషన్ చేయవలసి వస్తే ఉచితంగా చేస్తామని ఆయన ఒక ప్రకటనలో తెలియజేశారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకుడు


గోపాల్‌దిన్నె వివాహ వేడుకలో పోతురాజు సోమనాద్రి

**ఇటిక్యాల ఫిబ్రవరి 23 ప్రభాతవార్త :** వీపనగండ్ల మండలం గోపాల్‌దిన్నె గ్రామానికి చెందిన కొండమ్మ రమణయ్య గౌడ్ కుమారుడు కృష్ణ కుమార్ గౌడ్ వివాహము అక్షయతో ఇటిక్యాల మండలం గోపాల్ దిన్నె గ్రామంలో ఆదివారం వివాహం జరగగా వివాహానికి ఎర్రవల్లి మండలం కొండేరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ ముఖ్య నాయకుడు పోతురాజు సోమనాద్రి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అదేవిధంగా జిల్లా కేంద్రంలోని బృందావన్ గార్డెన్‌లో జరిగిన వివాహంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ జంబురామన్ గౌడ్ సోదరుడు బసవరాజు గౌడ్ కుమార్తె శాంతి విశ్వనాథ్ గౌడ్‌ల వివాహానికి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనివాసులు. మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ జంబురామన్ గౌడ్. కొండేరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ ముఖ్య నాయకుడు పోతురాజు సోమనాద్రి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వివాహంలో పాల్గొన్న వారిలో తిమ్మప్ప గౌడు, రాజశేఖర్ రెడ్డి, బీచుపల్లి, వెంకటేశ్వర్లు, వెంకటస్వామి గౌడ్, సిరాజ్, కాజన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు జిల్లా స్థాయి విద్యా సదస్సు

**ఉప్పునుంతల, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:** నేడు అచ్చంపేట పట్టణంలో లోటస్ బంకెట్ హాల్‌లో విద్యారంగం ప్రజాస్వామిక విలువలు ఉపాధ్యాయుల కర్తవ్యం", అనే అంశంపై జిల్లా స్థాయి విద్యా సదస్సును నిర్వహిస్తున్నట్లు డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు జక్కా రామస్వామి తెలిపారు. ఈ సదస్సుకు అఖిల భారత విద్యా హక్కు వేదిక సభ్యులు ప్రొ॥ హరగోపాల్ ముఖ్య వక్తగా హాజరవుతారని తెలిపారు. జిల్లా స్థాయి విద్యాసదస్సులో పాల్గొనే వారందరికీ మధ్యాహ్న భోజన వసతిని కల్పిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. జిల్లాలోని ఉపాధ్యాయులు విద్యార్థి సంఘాల నాయకులు ప్రజా సంఘాలు ఈ సదస్సుకు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## నూతన గృహప్రవేశంలో పాల్గొన్న డిసిసిబి చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి


నూతన గృహ ప్రవేశంలో పాల్గొన్న డిసిసిబి చైర్మన్

**పెబ్బేరు, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త :** పెబ్బేరు పట్టణంలో హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్ రెడ్డి గృహప్రవేశం కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసిన ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా డిసిసిబి చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ ఈర్లదిన్నె, రంగారెడ్డి, పెబ్బేర్ మాజీ మార్కెట్ చైర్మన్ గౌని బుచ్చారెడ్డి, సింగల్ విండో చైర్మన్ కోదండరామిరెడ్డి, సిడిసి మాజీ చైర్మన్ మూలమల్ల చంద్రశేఖర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మూలమల్ల వెంకటేశ్వర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# సంగం చెరువులో చెత్తచెదారం


చెత్త చెదారి, వ్యర్థాలు వేసిన దృశ్యం

**మద్దూర్, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా మద్దూర్ పట్టణ కేంద్రంలోని సంఘం చెరువులో గత కొన్ని రోజుల నుంచి కొందరు షాపు యజమానులు షాపులోని చెత్త చెదారం తీసుకువెళ్లి చెరువులో వేస్తున్నారు. దీని వలన చెరువులో ఉన్న చేప పిల్లలు మృత్యువాత పడుతున్నాయని చేపల సంఘం అధ్యక్షుడు ముత్యాల లాలప్ప, వెంకటేష్, రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. మద్దూర్ పట్టణ కేంద్రంలోని కొన్ని ప్రముఖ షాపుల్లోని యజమానులు చెత్త కాగితాలు,ప్లాస్టిక్ తీసుకువచ్చి వేయడం వలన విష పదార్థంగా తయారయ్యి చేప పిల్లలు చనిపోతున్నాయని వారన్నారు. ఎన్నోసార్లు షాప్ యజమానులకు తెలియజేసిన ఏమాత్రం పట్టించుకోవడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సాయంత్రం సమయంలో ద్విచక్ర వాహనదారులు చెరువు కట్టపై కాజీపురం గ్రామానికి వెళ్లే వాహనదారుల వెంబడి అక్కడ ఉన్న చెత్తాచెదారంలో పలు పదార్థాలు ఉండడం వలన కుక్కలు అక్కడ ఉండడంతో ద్విచక్ర వాహనాల వెంబడి పడుతున్నాయని కొంతమంది తెలిపారు. అక్కడి నుంచి రాత్రి సమయంలో బయలుదేరాలంటే భయపడుతున్నారని కాజీపురం గ్రామస్తులు కొందరు తెలిపారు. సాయంత్రం ఏడు గంటల ప్రాంతంలో చెత్తను తీసుకొచ్చి అక్కడ పాడవేస్తున్నారని కొందరు తెలిపారు. సంబంధిత శాఖ అధికారులు స్పందించి వెంటనే తగు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.


చెత్త చెదారి, వ్యర్థాలు వేసిన దృశ్యం

మహబూబ్‌నగర్



వార్త

నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

# యథేచ్ఛగా ఇసుక దందా..

- చోద్యం చూస్తున్న పోలీస్,రెవెన్యూ,మైనింగ్ అధికారులు



మోటారు బిగించి మట్టిని కడిగి ఇసుకను ఫిల్టర్ చేస్తేందుకు ఫిల్టర్ స్థావరం



భూత్పూర్ పట్టణానికి కూతవేటు దూరంలో ఏర్పాటు చేసుకున్న ఇసుక ఫిల్టర్ల స్థావరాలు

**భూత్పూర్,ఫిబ్రవరి23,ప్రభాతవార్త :** ఇసుక మాఫియా ఇసుకాసురులు గుట్టలు నేలమట్టం చేస్తున్నారు.నీటి నిల్వలుండే చెర్వులు,కాల్వలలో ఇసుకను అక్రమంగా తరలిస్తూ ఇసుకాసురులు వాల్టా చట్టానికి తూట్లు పొడుస్తున్నారు. భూత్పూర్ మున్సిపల్ కొన్ని వార్డులతో పాటు మండలంలోని పలు తండాలు,గ్రామాల్లో ఇసుక దందా మూడు పువ్వులు-ఆరుకాయలుగా వెలుగొందుతోంది. మండలంలోని కొన్ని గ్రామాల్లో ఇసుక ఫిల్టర్ల దందా కుటీర పరిశ్రమగా మారిందనే విమర్శలు,ఆరోపణలు స్థానికుల నుంచి బాహాటంగా వినవస్తున్నాయి. భూత్పూర్ పట్టణంలో పోలీస్ స్టేషన్‌కు కూతవేటి దూరంలో యధేచ్ఛగి ఇసుక ఫిల్టర్ స్థావరాలున్నా పట్టించుకునే నాథుడే లేడనే విమర్శలు వినవస్తున్నాయి. అక్రమార్కుల ఇసుక దందా కుటీర పరిశ్రమగా మారిందనే చెప్పాలి. కొంతమంది ఇసుక అక్రమ రవాణాదారులు అక్రమంగా మట్టిని తమ ఇష్టానుసారంగా త్రవ్వకాలు జరిపి నల్లగుట్ట నామ రూపాల్లేకుండా చేస్తున్నారు. తహసిల్ కార్యాలయం,పోలీస్ స్టేషన్‌కు కూతవేటు దూరంలో రెండు,మూడు ఇసుక ఫిల్లర్లుఏర్పాటు చేసుకుని ఇసుకను అక్రమంగా తరలిస్తూ విక్రయిస్తున్నా,తమకేమి పట్టనట్టుగా పోలీస్, రెవెన్యూ అధికారులు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినవస్తున్నాయి. ఇంతా జరుగుతున్నా సంబంధిత పోలీస్, రెవెన్యూ,మైనింగ్ అధికారులు చోద్యం చూస్తున్నారనే ఆరోపణలు స్థానికుల నుంచి వినవస్తు న్నాయి. ఇకనైనా సంబంధిత పోలీస్,రెవెన్యూ అధికారులు స్పందించి తమ ప్రాంతాల నుంచి ఇసుకను అక్రమంగా తరలిచంచే అక్రమార్కులు ఇసుకను తరలించకుండా తగుకట్టుదిట్ట మైన,కఠిన చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాలు,తండావాసులు కోరుతున్నారు.

# చికెన్,ఎగ్స్.. ఫ్రీ !

**జడ్చర్లలో ఎగబడ్డ జనం**



గుడ్లు, చికెన్ ఉచితంగా పంపిణీ చేస్తున్న దృశ్యం

**జడ్చర్ల, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:** బర్డ్ ఫ్లూ వైరస్‌తో ప్రజలు భయాందోళనలో ఉన్నారు. గత రెండు వారాలుగా చికెన్, గుడ్లు తినాలంటే భయపడుతున్నారు. అయితే చికెన్, గుడ్ల వల్ల ప్రమాదం ఏమీ లేదని అవగాహన కల్పించేందుకు జడ్చర్లలో స్థానిక శ్రీ వెంకటేశ్వర హాచిరీస్ నిర్వాహకులు వెంకటేష్ ప్రత్యేక మేళాను ప్రారంభించారు. మేళాలో ఫ్రీగా చికెన్, ఎగ్ ఐటెమ్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ చికెన్ ప్రియులు గత కొద్ది రోజులుగా నోటికి తాళం వేశారు. బర్డ్ ఫ్లూ భయంతో కనీసం కోడిని కాదు కదా.. కోడి గుడ్డును కూడా తినడం మానేశారు. అమ్మో చికెన్ తింటే ఏమవుతుందో ఏమో.. బర్డ్ ఫ్లూ వైరస్ మాకు కూడా వ్యాపిస్తుందేమో అనే అపోహలో కొంతమంది ఉన్నారు. అయితే ఈ విషయంపై నిపుణులు అవగాహన కల్పిస్తున్నారు. అలాంటిదేమి జరగదని.. చికెన్, గుడ్లు తింటే ఏం కాదని, 70 డిగ్రీల ఉష్ణోగ్రతలో ఉడికించి తింటే ఏం ఇబ్బంది ఉండదని చెబుతున్నారు. మనం సహజంగా ఇంట్లో ఉడికించే వేడి వంద డిగ్రీల వరకు ఉంటుందని వైరస్ ఉన్నా కూడా చనిపోతుందని కావున ఇలాంటి ఇబ్బంది ఉండదని నిర్వాహకులు సూచించారు.

## ప్రశాంతంగా టీజీ సెట్

**గురుకుల ప్రవేశ పరీక్ష కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్**



పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న అదనపు కలెక్టర్

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:** ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఆదివారం నిర్వహించిన గురుకుల ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. 5వ తరగతి గురుకుల ప్రవేశ పరీక్ష కేంద్రం అయిన మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని మోడల్ బేసిక్ ఉన్నత పాఠశాలను అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ పరిశీలించారు. విద్యార్థులకు తాగునీటి సౌకర్యం చక్కగా కల్పించాలని చీఫ్ సూపరింటెండెంట్‌కు సూచించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో ఏఎంఓ దుంకుడు శ్రీనివాస్ , చీఫ్ సూపరింటెండెట్ బాసిత్, డిపార్ట్మెంటల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# టన్నెల్‌లో టెన్షన్..టెన్షన్..









సహాయక చర్యల్లో రెస్క్యూ బృందాలు

- సహాయక సామాగ్రితో టన్నెల్‌లోకి
- ఎన్‌డిఆర్‌ఎఫ్, మిలటరీ బృందాలు
- సొరంగంలోకి ఆక్సిజన్..
- నిరంతరంగా నీరు,
- బురద, మట్టితోడే చర్యలు
- 13వ కిలోమీటర్ పైనుంచి రంధ్రం
- పనులను పర్యవేక్షిస్తున్న మంత్రులు
- ఉత్తమ్ కుమార్‌రెడ్డి,
- మంత్రి జూపల్లి కృష్ణారావు

**నాగర్ కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:** ఎస్ఎల్‌బీసీ (శ్రీశైలం ఎడమ గట్టు కాల్వ) సొరంగం వద్ద ఉత్కంఠ నెలకొన్నది. ఎప్పుడు ఏం జరుగుతుందో అని కార్మికులు, సిబ్బంది భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. శనివారం ఉదయం జరిగిన టన్నల్ ప్రమాదంతో రాష్ట్రమంతా ఉలిక్కి పడిన సంగతి తెలిసిందే. టన్నెల్లో చిక్కుకున్న ఎనిమిది మందిలో ఇద్దరు ఇంజనీర్లు, 6 మంది కార్మికులు ఉండగా వారిని సురక్షితంగా కాపాడేందుకు సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. అదే ప్రమాద సమయంలో మొత్తం 54 మంది కార్మికులు సొరంగంలోకి వెళ్లగా 46 మంది పరుగులు తీసి ప్రాణాలను కాపాడుకోగా ఇద్దరు ఇంజనీర్లు ఆరు మంది కార్మికులు టన్నెల్‌లోనే చిక్కుకుపోయారు. ఎన్డీఆర్ఎఫ్, సైనిక బృందాలతో కలిసి సొరంగంలోనికి వెళ్లిన మంత్రి జూపల్లి టన్నెల్ ల్లో చిక్కుకున్న ఎనిమిది మంది సిబ్బందిని రక్షించేందుకు ఆర్మీ ఎన్డీఆర్ఎఫ్ బృందాలతో పాటు నేవీ బృందాలను కూడా సంప్రదించారు. శ్రీశైలం ఎడమ గట్టు కాలువ (ఎస్ఎల్బీసీ) సొరంగ మార్గంలో పైకప్పు కూలిన ఘటనలో సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఇద్దరు ఇంజనీర్లు, ఇద్దరు ఆపరేటర్లు, నలుగురు కార్మికులు టన్నెల్లో చిక్కుకున్న విషయం తెలిసిందే. వారిని కాపాడేందుకు ఎన్డీఆర్ఎఫ్, సైనిక బృందాలు లోపలికి వెళ్లాయి. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు సహాయక చర్యలను పర్యవేక్షిస్తూ అధికారులతో సమీక్షలు నిర్వహిస్తున్నారు. సహాయక చర్యలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఎన్డీఆర్ఎఫ్, సైనిక బృందాలతో పాటు మంత్రి జూపల్లి కృష్ణారావు కూడా లోకో ట్రైన్‌లో సొరంగంలోకి వెళ్లారు. సొరంగం లోపలికి ఆక్సిజన్ పంపుతున్నామని, వాటర్ తోడేసే పనులు నిరంతరం సాగుతున్నాయని మంత్రి జూపల్లి కృష్ణారావు వెల్లడించారు. రెస్క్యూ టీమ్‌లు రాత్రి నుంచి అక్కడే పని చేస్తున్నాయని చెప్పారు. కూలిన మట్టి, నీరు చేరడంతో సహాయక చర్యలకు ఆటంకం ఏర్పడుతోందని, వాటిని తొలగించే పనిలో సహాయక బృందాలు శ్రమిస్తున్నాయని మంత్రి జూపల్లి ఇప్పటికే టన్నెల్ బోర్ మిషన్ (టిబిఎం) వరకూ సహాయక బృందాలు చేరుకున్నాయని, కార్మికులను రక్షిస్తామని మంత్రి జూపల్లి ధీమా వ్యక్తం చేశారు. రంగంలోకి 322 మంది ప్రత్యేక బృందాలు ఎస్ఎల్‌బిసి టన్నెల్‌లో 13వ కిలోమీటర్ వద్ద నీరు, మట్టి నీరు పెద్ద ఎత్తున పేర్కొన్నట్లు అధికారులు గుర్తించారు. సుమారు 12 మీటర్ల వ్యాసార్థంలో 200 మీటర్ల పొడవున మట్టి పేరుపై ఉన్నట్లు అంచనా వేశారు. శనివారం రాత్రి లోపలికి వెళ్లిన సిబ్బంది పరిస్థితినే ఉన్నతాధికారులకు వివరించారు. దీంతో ఆదివారం ఉదయం సామాగ్రితో పాటు రెస్క్యూ సిబ్బంది కూడా టన్నెల్లోకి వెళ్లారు. సుమారు 11 కిలోమీటర్ల వరకు లోకో ట్రైన్‌లో వెళ్లిన ఎన్డీఏ ఆర్ఎఫ్ బృందాలు అక్కడి నుంచి మూడు అడుగుల నీటిలో ముందుకు సాగారు. టన్నెల్లో బోరింగ్ మిషన్ వద్దకు చేరుకుని బోరింగ్ మిషన్ కొంత దెబ్బతిన్నదని రెండు వైపులా పూర్తిగా బురద మట్టి నిండిపోయి ఉన్నట్లు అధికారులు తెలియపరిచారు. సహాయక చర్యల్లో మొత్తం 332 మంది అధికారులు రెస్క్యూ బృందం లోపలికి వెళ్లారు. అందులో 130 మంది ఎన్‌డిఆర్ఎఫ్ 24 మంది హైడ్రాస్ సిబ్బంది 24 మంది ఆర్మీ బృందం 24 మంది సింగరేణి క్యాలరీస్ రెస్క్యూ టీమ్ 120 మంది ఎన్డిఆర్ఎఫ్ సిబ్బంది పాల్గొన్నట్లు తెలిపారు. సొరంగంలో 14వ కిలోమీటర్ వద్ద పైకప్పు కూలడంతో బృందాలు సుమారు పదమూడున్నర కిలోమీటర్ల వరకు వెళ్లగలిగారు.

## 7గంటలు సొరంగంలోనే మంత్రి జూపల్లి



మీడియాతో మాట్లాడుతున్న మంత్రి జూపల్లి కృష్ణారావు



రెస్క్యూ బృందాలతో సొరంగంలో మంత్రి జూపల్లి కృష్ణారావు

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:** ఎస్ఎల్బీసీ సొరంగంలోకి ఎన్డీఆర్ఎఫ్, రెస్క్యూ బృందాలతో కలిసి మంత్రి జూపల్లి కృష్ణారావు వెళ్లారు. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, సైనిక బృందాలతో కలిసి లోకో ట్రైన్‌లో టన్నెల్‌లోకి వెళ్లి సాయంత్రం వరకు టన్నెల్‌లోనే పరిస్థితిని సమీక్షించారు. మధ్యాహ్నం 1 గంట నుంచి ఆరు గంటలుగా సొరంగంలోనే ఉన్నారు. ప్రమాద స్థలం దగ్గర నుంచి ఇంజనీరింగ్ అధికారులు, ఎజెన్సీ ప్రతినిధులతో ఇంటర్ కాం ఫోన్ లో మాట్లాడారు. స్వయంగా సహాయక చర్యల్లో పాలుపంచుకున్నారు. సొరంగంలో చిక్కుకున్న వారిని కాపాడేందుకు లోపల జరుగుతున్న పనులను మంత్రి దగ్గరుండి పర్యవేక్షించారు. ప్రమాదం జరిగిన తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇంజనీరింగ్, సహాయక బృందాలకు మంత్రి దిశానిర్దేశం చేశారు. బయట నుంచి ప్రమాదస్థలికి సొరంగంలో మధ్య దూరం 13.5 కి.మీ ఉన్నట్లు అధికారులు గుర్తించారు. పర్యవేక్షించిన రాష్ట్ర డిజాస్టర్ మేనేజ్మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ నాగర్ కర్నూలు జిల్లా దోమలపెంట వద్ద ఎస్ఎల్బిసి వద్ద కొనసాగుతున్న సహాయక చర్యలను పర్యవేక్షించిన రాష్ట్ర డిజాస్టర్ మేనేజ్మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్ కుమార్, రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో వివరాలను అడిగి తెలుసుకున్నారు.

# అభివృద్ధికి చిన్నారెడ్డి ఎప్పుడు అడ్డు కాదు

- అభివృద్ధి చేసేవారికి
- పాదాభివందనం చేస్తా
- పైసాకు గొర కానీ నాయకులను
- పక్కన పెట్టుకొని ముందుకు వెళ్లలేం
- కాంగ్రెస్ పార్టీలోనే
- పుట్టాం కాంగ్రెస్ పార్టీలోనే చస్తాం
- రాష్ట్ర ప్రణాళికా సంఘం
- ఉపాధ్యక్షుడు జి చిన్నారెడ్డి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న జి చిన్నారెడ్డి

**వనపర్తి ప్రతినిధి,ఫిబ్రవరి23 ప్రభాతవార్త:** అభివృద్ధికి చిన్నారెడ్డి ఎప్పుడు అడ్డు కాదని, తాను ప్రజల అభివృద్ధి కోసం పాటు పడే వ్యక్తి మాత్రమేనని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు జి చిన్నారెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ శనివారం నియోజకవర్గంలోని పలు అభివృద్ధి శంకుస్థాపనల కార్యక్రమంలో భాగంగా గోపాల్‌పేట్ మండల కేంద్రంలో ఏర్పాటు చేయాల్సిన మార్కెట్ యార్డ్ ను రైతులకు ఇబ్బంది కలిగే విధంగా ఒక వ్యక్తి స్వలాభం కోసం కొండల్లో, కోనల్లో ఎక్కడో మండల కేంద్రానికి దూరంగా నిర్మాణం చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. అందులో భాగంగానే రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సాక్షిగా ఆయన శంకుస్థాపనకు అడ్డుగా కూర్చున్నానని, ప్రజలకు ఇబ్బంది కలిగే విధంగా ఎలాంటి చర్యలు తీసుకున్న ప్రజల శ్రేయస్సు కోసం నేనెప్పుడూ పాటుపడతారన్నారు. తాను అభివృద్ధికి అడ్డుపడతానని కొంతమంది విశ్వప్రచారం చేస్తున్నారని, 40ఏళ్ల రాజకీయ చరిత్రలో ఏనాడు ఎలాంటి అవినీతికి పాల్పడలేదని, ఎవరైనా అభివృద్ధి పనులు చేస్తే వారికి పాదాభివందనం చేస్తానని తెలిపారు. పైసాకు గొరకాని నాయకులు మండలాలలో రాజ్యమేలుతున్నారని ఆయన మండిపడ్డారు. నేను బిక్ష పెడితే రాజకీయంలోకి వచ్చిన రాజకీయ నాయకులు ఈరోజు ఇష్టను సారంగా వ్యవహరిస్తున్నారని గుర్తు చేశారు. మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అహంబావి, అవినీతిపరుడని తనకి ఎప్పటికీ నచ్చని వ్యక్తి అని తనపై ఉన్న భిన్న అభిప్రాయంతో తన మాతృమూర్తి చనిపోతే కూడా వెళ్లలేదని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. అలాంటి నేను మాజీ మంత్రి తో రహస్యమంతనాలు ఎప్పుడు జరిపానో ఆధారాలు ఏమైనా ఉంటే బయటపెట్టాలని సవాలు విసిరారు. గత అసెంబ్లీ ఎన్నికలలో పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినట్లు కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని, కన్నతల్లి లాంటి కాంగ్రెస్ పార్టీకి ఏనాడు ద్రోహం చేయబోనని హితవు పలికారు. నియోజకవర్గంలోని రెండు మండలాలకు చెందిన పైసకు గోరకాని ఇద్దరు వ్యక్తులు ఘణపురం మండలానికి చెందిన సాయి చరణ్ రెడ్డి, గోపాల్ పెట్ కు చెందిన సత్యశీల రెడ్డి ,పినుగలపై పైసలు ఏరుకునేవారని, వారి స్వప్రయోజనాల కోసం పార్టీని వాడుకోవాలని చూస్తే ఊరుకోనని హెచ్చరించారు. చిన్నారెడ్డి అనే వ్యక్తి కాంగ్రెస్ లోనే పుట్టి, కాంగ్రెస్ లోనే చేస్తానని, కొందరిల మూడు పార్టీలు మారలేదని గుర్తు చేశారు. సమావేశంలో మాజీ జెడ్పిటిసి రాజేంద్రప్రసాద్ యాదవ్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బి.కృష్ణ కదిర రాములు, కోళ్ల వెంకటేష్ ,అడ్వకేట్ కిరణ్ కుమార్, ఎండి బాబా, రాగి వేణు, ద్వారపోగు శివ, సమద్, అక్తర్, కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలు

- గిరిజన సంక్షేమం కోసం ప్రత్యేక కృషి
- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



సంత్ సేవాలాల్ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే

**కల్వకుర్తి,ఫిబ్రవరి23 ప్రభాతవార్త:** గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహరాజ్ 286వ జయంతి వేడుకలను కల్వకుర్తి పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈజయంతి వేడుకలకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హజరయ్యారు. కల్వకుర్తిపట్టణంలోని పాలమూరు చౌరస్తా నుంచి దేవరకొండ రోడ్డులో ఉన్న సంత్ సేవాలాల్ మహరాజ్ భవనం వరకు పెద్ద ఎత్తున ప్రత్యేక వేషధారణతో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి గిరిజన సంప్రదాయ వేషధారణలో తలపాగా ఆటపాటలతో ర్యాలీ భవనం వరకు చేరింది. అనంతరం భవనం వద్ద బోగు భండారు పూజ కార్యక్రమంలో సంత్ సేవాలాల్ మహరాజ్ చిత్ర పటానికి, జగదాంబ మాతల వద్ద ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొని ప్రత్యేక

- మిగతా3లో..

# అంతా శివోహం..

- శివనామస్మరణతో మార్మోగుతున్న నల్లమల
- దారులన్నీ శ్రీశైల మల్లన్న క్షేత్రానికే
- వందల కిలోమీటర్ల కాలినడకన ప్రయాణం
- స్వాముల సేవలో దాతలు, వివిధ సంస్థలు, సంఘాలు



**మహబూబ్‌నగర్ బ్యూరో, ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:** శ్రీశైల దారులన్నీ శివనామ స్మరణతో మారుమోగుతున్నాయి. మహాశివరాత్రికి శ్రీశైల మహా క్షేత్రానికి చేరుకునేలా నడక దారిలో భక్తులు ప్రయాణం కొనసాగిస్తున్నారు. కర్ణాటక నుంచి లక్షలాదిగా భక్తులు దారిపొడవునా శివనామస్మరణ చేసుకుంటూ కాలినడకన పాదయాత్రగా బయలుదేరారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నుంచి వేట వేలాదిగా శ్రీశైలానికి పాదయాత్రగా బయలుదేరుతుంటారు. ఎర్రటి ఎండలో కాలినడకన శివస్వామి మాల ధారణ చేసిన వారే కాకుండా స్వామివారి కుటుంబ సభ్యులు సామాన్య ప్రజలు కూడా పాదయాత్రగా వెళుతుంటారు. దశాబ్దాలుగా పాదయాత్ర చేస్తున్నట్లు చాలామంది భక్తులు చెబుతున్నారు. పాదయాత్రగా శ్రీశైలం వెళ్లే వారికి దారి పొడవునా వివిధ సేవాసమితులు స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో పండ్లు ప్రసాద పంపిణీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. భక్తిభావంతో పాదయాత్ర మహాశివరాత్రి పర్వదినానికి వేళైంది. మరో మూడ్రోజుల్లో పండుగ రానున్నది. కానీ అంతకంటే వారం ముందు నుంచే ఉమ్మడి పాలమూరులో ముఖ్యంగా నల్లమల ప్రాంతంలో పండుగ శోభ సంతరించుకున్నది. హిందువులందరికీ శివరాత్రి ఎంతో ముఖ్యమైన పండుగ. ఇందులో భాగంగా ఉపవాస దీక్షలతోపాటు శివాలయాల్లో పూజలు చేసి భక్తిని చాటుకొంటుంటారు. ఇదిలా ఉంటే ప్రముఖ జ్యోతిర్లింగ పుణ్యక్షేత్రంగా బాసిల్లుతున్న శ్రీశైలంలోని మల్లికార్జునస్వామి, శక్తిపీఠమైన భ్రమరాంబదేవిని దర్శించుకునేందుకు శివభక్తులు పయనమయ్యారు. స్వాముల

**సేవలో ..**

కాలినడకన శ్రీశైలం వెళ్లే భక్తులకు అడుగడుగునా స్వచ్ఛంద సంస్థలు, వివిధ సంఘాల ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నారు. స్వాములకు అల్పాహారం, అన్నదానం తాగునీటి సౌకర్యం కల్పిస్తున్నారు. దారి పొడవునా టెంట్లు ఏర్పాటు చేసి తాగునీటి సౌకర్యం అల్పాహారం విశ్రాంతి తీసుకునే ఏర్పాట్లు స్వాములకు కల్పిస్తున్నారు. ఉడిపి, వెంకటాపురం వంటి ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు కాలి నడకన శ్రీశైలం వస్తారు. ఉగాదికి, మహాశివరాత్రికి కర్ణాటక నుంచి వందలాది మంది భక్తులు వస్తుంటారు. వారు వెంకటాపురం నుంచి అటవీ ప్రాంతంలోకి వెళుతారు. స్థానిక యువకులు భక్తులకు సేవలు అందిస్తారు.

### 15 ఏళ్లుగా వెళ్తున్న..



కర్ణాటకలోని సేడం ప్రాంతం నుంచి ప్రతి ఏటా మేము పాదయాత్రగా శ్రీశైల క్షేత్రానికి వెళుతుంటాం. మాతోపాటు స్వాములను కూడా కాలినడకన శ్రీశైల మల్లన్న క్షేత్రానికి చేరుకుంటాం..రాత్రి పగలు ఎండా వాన తేడా లేకుండా శివనామ స్మరణతో ముందుకు వెళుతుంటాం. మాకు స్వచ్ఛంద సంస్థల వారు వివిధ సంఘాల ఆధ్వర్యంలో దారి పొడవునా సేదతీరేందుకు వసతులు కల్పించడం, తాగునీటి అల్పాహారం కూడా కల్పించడం చాలా సంతోషంగా ఉంది.

**ఆశోక్ గురుస్వామి, సేడం కర్ణాటక**



కాలినడకన శ్రీశైలం వెళ్తున్న స్వాములు